పేజిలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

N 24 NEWS · AWJA NEWS · MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 99 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 11-7-2026 పేజీలు 12 వెల 5/-





# మాట తప్పడం రేవంత్ సంస్కృతి

- భద్రాద్రి రాముడి సాక్షిగా చెప్పిన రుణమాఫీ ఏమైంది?
- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకపోవడం వైఫల్యమే
- తెలంగాణకు అన్యాయం చేసి చంద్రబాబుకు జలకప్పం
- సీఎం రేవంత్‌పై హరీశ్ ఆగ్రహం



**హైదరాబాద్, జూలై 10: మీడియా టుడే**
మాట తప్పడం, పార్టీలు మారడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సంస్కృతి అని.. తాను అలా కాదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి 20 ఏళ్ల రాజకీయ చరిత్ర, తన 25 ఏళ్ల రాజకీయ చరిత్రే అందుకు నిదర్శనమని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. భద్రాద్రి శ్రీరాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానని రేవంత్ చేసిన ప్రమాణం ఏమైందని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోయలేని తన చేతగానితనాన్ని సీఎం అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూడటం హీనమైన చర్య అని మండిపడ్డారు. 28 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు చెక్కు చెదరలేదని, ఇప్పుడు వస్తున్న లక్ష క్యూసెక్కుల వరదకు ఏదో జరుగుతుందని ఎందుకు భ్రమలు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం నీటిని వదిలేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల ద్వారా రోజుకు 3 టీఎంసీల చొప్పున ఇప్పటికే 60 టీఎంసీలకు పైగా వినియోగించుకుందని తెలిపారు. పట్టిసీమలో మొత్తం 24 మోటార్లను ఫుల్ రన్‌లో ఉంచి గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం కృష్ణా డెల్టాకు తరలిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకుని కూర్చోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణకు నష్టంచేసి.. తన గురువు చంద్రబాబుకు జలకప్పం కడుతున్నట్లుగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాహుబలి పంపులు సిద్ధంగా ఉన్నా.. ఆన్ చేయకపోవడం చంద్రబాబుతో చీకటి ఒప్పందంలో భాగమేనని విమర్శించారు. కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉన్నా పంపులు ఆన్ చేయకుండా నీటిని దిగువకు వదిలేయడం తెలంగాణ రైతాంగానికి రేవంత్ చేస్తున్న నమ్మక ద్రోహమని మండిపడ్డారు. నీళ్లు ఉండి కూడా వాడుకోకపోవడం కంటే పెద్ద వైఫల్యం ఇంకేముంటుందని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల కడుపు కొట్టే రాజకీయాలు మంచివి కావని హితవు పలికారు. తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టి చంద్రబాబు రుణం తీర్చుకునే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ద్వేషంతో తెలంగాణ రైతుల భవిష్యత్తును బలిచేయడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ తాగు, సాగునీటి గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే కన్నెపల్లి పంపులు ఆన్ చేసి ఎల్లంపల్లి, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఈసారి 117 సీట్లు

## అసెంబ్లీ సీట్లు 182కు, లోక్‌సభ 26కు పెరుగుతాయి

- 2029 మే, జూన్ నెలల్లో ఎన్నికలు
- రాష్ట్రంలో 20 లోక్‌సభ సీట్లు గెలుచుకుంటాం
- కల్వకుంట్ల కౌరవ వంశాన్ని పాతాళంలోకి తొక్కుతాం
- బీజేపీతో హరీశ్ చీకటి బేరాలు సాగుతున్నాయ్
- కాదంటే రాముడి మీద, మామ మీద ఒట్టేయ్
- రైతుల కోసం నెలకు 5,525 కోట్లు ఖర్చు పెడుతున్నాం
- 5 లక్షల మందితో ఖమ్మంలో రాహుల్ సభ
- రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు

**ఖమ్మం, జూలై 10 : మీడియా టుడే**
తెలంగాణ శాసనసభ ఎన్నికలు అందరూ అనుకుంటున్నట్లు 2028లో కాకుండా 2029 మే, జూన్ నెలల్లో జరగబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలు జరుగుతాయని, ఆ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెసే మరోసారి అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్.... ఇదే వచ్చే ఎన్నికల్లో పార్టీ నినాదమని, కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పునర్విభజన తర్వాత లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కు, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. కాంగ్రెస్ 117 సీట్లలో గెలిచి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అన్నారు. లోకసభలోనూ 20 సీట్లు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దీన్ని సాధించడం కోసం రోజుకు 18 గంటలు మంత్రులంతా పని చేస్తామని, కార్యకర్తలు కూడా ఇదే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుంట్ల కౌరవ వంశాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి తప్పించి, పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించొద్దని కోరారు. 2023లో ఖమ్మంలో రాహుల్ సభ తర్వాత గాంధీభవన్‌లో తనను కలిసిన జర్నలిస్టులకు కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని చెప్పానన్నారు. ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాని కాంగ్రెస్ అధికారంలోకి ఏం వస్తుందని వారు ప్రశ్నించగా, తను కాంగ్రెస్ సాధించే సీట్లు చిట్టీపై రాసి, సీల్డ్ కవర్లో పెట్టుకోండి, డిసెంబర్‌లో తెరవండని చెప్పానని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ 65, సీపీఐ 1, బీజేపీ 8-9, ఎంఐఎం 6-7 గెలుస్తాయనీ మిగిలినవి మాత్రమే కేసీఆర్ భజనపరులు గెలుస్తారని నాడు చెప్పానని, డిసెంబరు 2023 ఫలితాలు అదే విధంగా వచ్చాయని చెప్పారు. మోదీ కుయుక్తులతో డీలిమిటేషన్ బిల్లును ఆమోదించుకొనే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయని, అనంతర పరిణామాలకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# నన్ను చంపేస్తే.. ఇరాన్ సర్వనాశనమే

## దీనిపై ముందే ఆదేశాలిచ్చా: ట్రంప్



**వాషింగ్టన్, జూలై 10: మీడియా టుడే**
తాను ఇరాన్ 'కిల్‌లిస్ట్'లో మొదటిస్థానంలో ఉన్నానని.. ఒకవేళ వాళ్లు తనను చంపేస్తే ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని ముందే ఆదేశాలు ఇచ్చానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. తాజాగా న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. "నాకేదైనా జరిగితే ఇరాన్‌పై కనీవినీ ఎరుగనంత స్థాయిలో బాంబులు వేయాలని ముందే ఆదేశాలు ఇచ్చాను" అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికిప్పుడు తనపై హత్యాయత్నం జరగబోతోందన్న నిఘా సమాచారమేదీ లేదని చెప్పారు. ఖమేనీ అంత్యక్రియల సందర్భంగా.. ట్రంప్‌ను చంపాలంటూ బ్యానర్లు కనిపించాయి. పలువురు ఐఆర్‌జీసీ కమాండర్లు ఖమేనీని చంపిన ట్రంప్‌కు అదే గతి పడుతుందనీ హెచ్చరికలు కూడా చేశారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# చట్టంతో కట్టడి..

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు..

- భావ వ్యక్తీకరణ సరే.. దూషణలకు దిగేవారికి చెక్
- అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోం..
- క్యాబినెట్ భేటీలో సీఎం స్పష్టీకరణ



**అమరావతి, జూలై 10 మీడియా టుడే**
సోషల్ మీడియా దుర్వినియోగానికి చెక్ పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే సహించొద్దని క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాలు దీనిపై అమలుచేస్తున్న చట్టాలు, విధానాలు, నియంత్రణ వ్యవస్థలపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెగబడుతున్న హ్యాండ్లర్లను గుర్తించే సాంకేతిక శిక్షణను పోలీసులకు ఇప్పించాలని, సైబర్ నేరాలపై విషయ పరిజ్ఞానం కలిగినవారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించాలని తీర్మానించింది. అవసరమైతే సైబర్ నిపుణులతో పోలీసులు సమన్వయం చేసుకునేలా ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పాలని యోచించింది. మహిళలు, బాలికలపై వేధింపుల నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించింది. ఈమేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాల వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్యాబినెట్‌లో సోషల్ మీడియాపైనే అధిక చర్చ జరిగిందని తెలిపారు. "సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననం, అసభ్యకర పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలను.. ప్రజాస్వామ్య విలువలకు, సామాజిక సామరస్యానికి తీవ్రమైన ముప్పుగా పరిగణించాలి. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలేగానీ, వ్యక్తిగతంగా కాదు. ఈ అంశంపై పోలీస్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించాం. ముఖ్యంగా మహిళలు, బాలికలు, మైనర్లపై సోషల్ మీడియా ద్వారా అవమానకరమైనప్రచారం, అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది.

### రెండు చోట్ల ఓటు ఉంటే

# ఏడాది జైలు


- ఉద్దేశపూర్వకంగా అలా పొంది ఉంటే శిక్ష, జరిమానా
- ఓటర్లంతా 'సర్'లో పాల్గొని ఓటుహక్కును రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి ఇవ్వాల్సిందే
- తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జూలై 10: మీడియా టుడే**
ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష, జరిమానా పడుతుందని హెచ్చరించారు. శుక్రవారం ఇక్కడ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో.. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు సంబంధించిన సందేహాలకు సమాధానాలిచ్చారు. రాష్ట్రంలోని ఓటరు జాబితా ఆధారంగా.. ఎవరికైనా రెండు చోట్ల ఓటు ఉంటే, తాము గుర్తించగలుగుతామని.. అదే రెండు రాష్ట్రాల్లో ఉంటే దాన్ని ఈసీఐ గుర్తించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకోసం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) 'డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్' (డీసీఈ) అనే అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను తీసుకొచ్చిందని చెప్పారు.

# వాళ్లు నన్ను చంపేస్తారేమో..

## అయినా డిసెంబరులో వెళ్లిపోతా!

### బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, జూలై 10: మీడియా టుడే**
బంగ్లాదేశ్ మాజీ ప్రధానీ షేక్ హసీనా డిసెంబరులో స్వదేశానికి తిరిగి వెళ్లి కోర్టుకు లొంగిపోతానని ప్రకటించారు. తనతో పాటు అవామీ లీగ్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలు కూడా తిరిగి వస్తారని ఆమె తెలిపారు. తనను అరెస్టు చేయవచ్చని, చంపే ప్రమాదం కూడా ఉందని, అయినా తగ్గబోనని అన్నారు. ఒకవేళ తాను చనిపోవాల్సి వచ్చినా తన తల్లిదండ్రుల ఖననం జరిగిన నేలపైనే చనిపోవాలని కోరుకుంటున్నానని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2024లో జరిగిన విద్యార్థుల ఆందోళనల అణిచివేత కేసులో బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది.

# కన్నెపల్లి పంపులను ఆన్ చేయండి

- రాజకీయాలు కాదు, రైతుల బాధ అర్థం చేసుకోండి
- సీఎం రేవంత్‌కు ఈటల డిమాండ్
- తనకు తెలంగాణ ఫస్ట్ .. పార్టీ నెక్ట్స్ అన్న బీజేపీ ఎంపీ



**హైదరాబాద్, జూలై 10: మీడియా టుడే**
రాష్ట్రవ్యాప్తంగా కరువు ఘంటికలు మోగుతున్న దృష్ట్యా ప్రాణహిత నుంచి వృథాగా పోతున్న జలాలను కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి ఎత్తిపోయాలని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు రిటైర్డు ఇంజనీర్లతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీని నింపాలని గానీ, చుక్క నీరు నిల్వ చేయాలని గానీ తాము కోరడం లేదని ఈటల స్పష్టం చేశారు. ప్రాణహిత నుంచి వెళుతున్న నీరు కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోయడానికి అనుకూలంగా ఉందని, ఆ నీటిని పంపింగ్ చేసి రైతులకు ఇవ్వాలని అడుగుతున్నామని అన్నారు. కన్నెపల్లి నుంచి నీటిని పంపింగ్ చేసి అన్నారంలో వేయాలని, అన్నారం నుంచి సుందిళ్లకు, అక్కడి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు తరలించవచ్చని ఈటల తెలిపారు. ఎల్లంపల్లి నుంచి ఎక్కడికైనా ఎన్ని టీఎంసీలనైనా పంపింగ్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రాజకీయాలు అడ్డుపెట్టుకుని రైతుల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. సీఎం రేవంత్, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేషజాలకు వెళ్లకుండా, రాజకీయాలు చేయకుండా రైతుల ఆందోళనను అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే వేసిన విత్తనాలకు కుండలతో, ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నారని, కనీసం ఒక్క తడికి నీరిచ్చినా పంట నిలుస్తుందని తెలిపారు. కాగా, తెలంగాణ బిడ్డనైన తనకు 'తెలంగాణ ఫస్ట్... తర్వాత పార్టీ . తర్వాతే నేను' అని ఈటల చెప్పారు. రాజకీయాల ముసుగులో ప్రజల జీవితాలతో చెలగాటమాడే ప్రయత్నం ఎవరు చేసినా ఏ పార్టీ చేసినా ప్రేక్షకపాత్ర పోషించబోనని స్పష్టం చేశారు. ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడితే అక్కడ తాను ఉంటాని, ఏకే 47తో కణతకు గురిపెట్టినా తన నైజం మారదని ఈటల పేర్కొన్నారు. కాగా, బీఆర్ఎస్‌ను బోనులో నిలబెట్టే ఉద్దేశంతో ఉత్తర తెలంగాణ రైతులను, హైదరాబాద్ ప్రజలను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలీసులను నమ్మి మోసపోయా!

## ముందే హెచ్చరిస్తే 'కరూర్' దుర్ఘటన జరిగేది కాదు: విజయ్



**చెన్నై, జూలై 10 మీడియా టుడే**
కరూర్‌లో పోలీసులను నమ్మి తాను మోసపోయానని తమిళనాడు సీఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనం విపరీతంగా పోగయ్యారని తాను కరూర్‌లోకి ప్రవేశించే ముందే పోలీసులు హెచ్చరించి ఉంటే సభను రద్దు చేసుకుని వెళ్లేవాడినన్నారు. ఊరి పొలిమేరలో పోలీసులు తమను సాదరంగా ఆహ్వానించి నగరంలోకి, విపరీతమైన జనంలోకి పంపి కపట నాటకమాడారని విజయ్ అన్నారు. కరూర్ దుర్ఘటనకు ఎవరు బాధ్యులో, ఎవరి సూచనల ప్రకారం ఆ దుర్ఘటన జరిగిందో తనకు బాగా తెలుసునని అన్నారు. కరూర్ రోడ్‌షోను సాకుగా పెట్టుకుని కుటిల రాజకీయాలు చేయాలనుకున్న డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు ఎన్నికల్లోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని విజయ్ అన్నారు. కరూర్ తొక్కిసలాటలో మృతి చెందినవారికి నివాళులర్పించేలా స్మారకస్థూపం ఏర్పాటు చేయనున్నట్లు విజయ్ ప్రకటించారు. కరూర్ దుర్ఘటనలో చనిపోయిన 41మంది కుటుంబాల్లో 31 మందికి సీఎం విజయ్ శుక్రవారం ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈరోడ్‌కు చెందిన శాంతి అనే మహిళ ఉద్యోగం చేయలేని స్థితిలో వుండడంతో ఆమెకు రూ. 10లక్షల ఆర్థికసాయాన్ని అందించారు.

# హైదరాబాద్ ఆశాడ బోనాల ఉత్సవాలు

**తెలంగాణ గంగా-జమున తెహజీబ్‌కు ప్రతీక - గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

**బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో అధికారులకు మంత్రి కొండా సురేఖ దిశా నిర్దేశం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 10:** పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం,వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నది.జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నది.భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలి. దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణలో అన్ని శాఖలు సహకరించాలి.గోల్కొండ కోటలో జరిగిన జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో అధికారులకు మంత్రి కొండా సురేఖ దిశా నిర్దేశం చేశారు.అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ గారు.హైదరాబాద్ లో ప్రతి ఏటా నిర్వహించే ఆశాడ బోనాల ఉత్సవాలు ఇక్కడి గంగా జమున తెహజీబ్ ప్రత్యేకతను చాటుతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ, ముస్లిం పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదని మంత్రి అన్నారు.ఈ రోజు హైదరాబాద్ లోని గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారి దేవస్థానంలో మంత్రి కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, జిహెచ్ఎంసి, ఐ అండ్ పి ఆర్ తదితర శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు గోల్కొండ జగదాంబికా అమ్మవారి చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నదని అన్నారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జూలై 16న లంగర్ హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే అమ్మవారి బోనం సమర్పణ, తొట్టెలు రథం ఊరేగింపు, మెట్ల పూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి జూలై 16, 19, 23, 26, 30, ఆగష్టు 2,6,9,13 తేదీల్లో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, ప్రత్యేక బస్సులు తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని స్పష్టం చేశారు.దేవాలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు, సూచిక బోర్డులు, షెడ్లు తదితర సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అలాగే భక్తుల దర్శనం సాఫీగా సాగేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని ఆదేశించారు.బోనాల ఉత్సవాలు కొనసాగినన్ని రోజులు పోలీస్ శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనుమానితుల ఫొటోలతోకూడిన వాల్ పోస్టర్లను ప్రదర్శిస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు. జిహెచ్ఎంసి కాలపరిమితిని నిర్దేశించుకుని పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి నిర్దేశించారు. విద్యుత్ శాఖ కరెంటు వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు గర్భిణీలు బాలింతల విషయంలో అన్ని శాఖలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కొండ సురేఖ ఆదేశించారు.దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సహకరించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలని మంత్రి సురేఖ గారు ఆదేశించారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్న మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలా కట్టుబడి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను మంత్రి కొండా సురేఖ గారు ఆవిష్కరించారు. గోల్కొండ జగదాంబికా అమ్మవారి దేవస్థానానికి వచ్చిన మంత్రి కొండా సురేఖ గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి సురేఖ గారు ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జగదాంబికా అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వర్షాలతో, పాడిపంటలతో పచ్చగా వుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ అమ్మవారిని ప్రార్థించారు.

# పోలీసింగ్‌లో టెక్నాలజీపై పట్టు పెంచుకోండి

**వోక్సెన్‌లో తొలి బ్యాచ్ కంప్యూటర్ శిక్షణ పూర్తి.. ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో జూలై 10.** పోలీసు శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వేగంగా పెరుగుతున్నందున ప్రతి పోలీసు ఉద్యోగి కంప్యూటర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ సూచించారు. జిల్లా పోలీసు సిబ్బందికి వోక్సెన్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఎంఎస్ ఆఫీస్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం తొలి బ్యాచ్ ముగింపు సందర్భంగా శుక్రవారం ఆయన పాల్గొని శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బందికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఎంఎస్ వర్డ్, ఎక్సెల్ వంటి సాఫ్ట్‌వేర్‌లపై ప్రావీణ్యం పెంపొందితే కార్యాలయ పనితీరు మరింత వేగవంతంగా, ఖచ్చితంగా సాగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్, టెక్ టీమ్ సిబ్బంది కలిపి మొత్తం 180 మందికి మూడు బ్యాచ్‌లుగా, ఒక్కో బ్యాచ్‌కు మూడు రోజుల పాటు ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను రోజువారీ విధుల్లో అమలు చేసి పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.పోలీసు శాఖలో సేవల నాణ్యత పెంపునకు ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు దోహదపడ తాయని ఎస్పీ అన్నారు. తొలి బ్యాచ్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన సిబ్బందిని అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ నిర్వహణలో సహకరించిన వోక్సెన్ యూనివర్సిటీ




యాజమాన్యం, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వోక్సెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, జిల్లా పోలీసు అధికారులు, శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గణితం ద్వారా సులువైన పరిష్కారాలు

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో వివరించిన ఐఐటీ బాంబే ఆచార్యుడు ప్రొఫెసర్ శివాజీ గణేష్**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 10 :** 'ఒక ఆలోచన, మూడు సమస్యలు, ఒక పద్ధతి' అనే సూత్రం ద్వారా మనకు ఎదురయ్యే సవాళ్లకు గణిత శాస్త్రం ద్వారా పరిష్కారాలను చూపొచ్చని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బొంబాయికి చెందిన ప్రొఫెసర్ శివాజీ గణేష్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'పాక్షిక అవకలన సమీకరణాలు (పీడీఎఫ్ లు), వైవిధ్య విశ్లేషణ' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత, గణాంక శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన వైవిధ్య విశ్లేషణ పునాదులను సదస్యులకు పరిచయం చేశారు. ఒక అంతరంలోని ప్రమేయాల నుంచి డైరిక్లెట్ సూత్రం వరకు గల ప్రయాణాన్ని వివరించారు. వైవిధ్యాల కలన శాస్త్రంలో ప్రత్యక్ష పద్ధతిని ఉపయోగించి కనిష్ఠీకరణల ఉనికిని వెల్లడించారు. ఒక సంవృత అంతరంలో అవిచ్ఛిన్న ప్రమేయం(=గీఅ)లో రేఖీయ వ్యవస్థ, ప్రమేయ అంతరాళంలో ఒక సరిహద్దు విలువ సమస్య -- అనే వేర్వేరుగా కనిపించే మూడు గణిత సమస్యలను, ఒక శక్తి ప్రమేయాన్ని కనిష్ఠీకరించే భావన ద్వారా ఎలా ఏకీకృతం చేయవచ్చో ప్రొఫెసర్ శివాజీ ప్రదర్శించారు. సమీకరణాలను నేరుగా పరిష్కరించడం ద్వారా కాకుండా, ప్రత్యక్ష పద్ధతిని (డైరెక్ట్ మెథడ్) ఉపయోగించడం ద్వారా పరిష్కారాల ఉనికిని స్థాపించవచ్చని ఆయన వివరించారు. ఈ ప్రత్యక్ష పద్ధతిలో, ఒక కనిష్ఠీకరణ క్రమాన్ని నిర్మించడం, ఒక అభిసరణ ఉపక్రమాన్ని సంగ్రహించడం, విరామం తీసుకోవడం వంటివి ఉంటాయన్నారు. గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, డాక్టర్ శివారెడ్డి శేరిల సమక్షంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ మోతెహార్ రెజా అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సమన్వయం చేశారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి**

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 10 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియలో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇమిగ్రేషన్ ఫారాలు, ఓటరు జాబితా ప్రక్రియ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఐచ్చితం శ్రీధర్, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి , జిల్లేల కృష్ణారెడ్డి, మురుకుంట్ల అరవింద్, అర్కల భూపాల్ రెడ్డి, నాగేష్, అర్కల కామేష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య



నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**ఉద్యోగాన్ని పవిత్రంగా భావించాలి**

**- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 10:** జిల్లాలో వివిధ శాఖలలో ఉద్యోగాలు చేస్తూ మరణించిన వారి కుటుంబంలోని అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగ నియామక పత్రాలను గురువారం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.రెవెన్యూ శాఖలో 17మంది, గాంధీ ఆసుపత్రి 1, ఏసీబీ కార్యాలయం 1, ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 1, ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి 1 మొత్తం 21 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగాన్ని పవిత్రంగా భావించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె నూతన ఉద్యోగులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో వెంకట్రామిరెడ్డి, సెక్షన్స్ సిబ్బంది, అభ్యర్థుల యొక్క కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడ ఇందిరమ్మ కాలనీలో శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయంకు భూమి పూజ

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 10 :**



పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ సర్కిల్ బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ ఇందిరమ్మ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై..ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ దేవాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని వారు హామీ ఇచ్చారు. హాజరైన అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్, జ్ఞానేశ్వర్, గోపాల్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కరీంనగర్ శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ ( సుడా ) ఇన్చార్జిగా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 10 :** కరీంనగర్ శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ సుడా బాధ్యతలు జిల్లా కలెక్టర్ చేతుల్లోకి వెళ్లాయి . ఇప్పటివరకు చైర్మన్గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పదవీకాలం బుధవారంతో ముగిసింది. గురువారం కొత్త సుడా చైర్మన్ ను ఎన్నుకుంటారేమో అని వేచి చూశారు కొంతమంది నాయకులు. దీంతో ప్రభుత్వం కొత్త కమిటీని నియమించే వరకు కలెక్టరే ఇన్చార్జిగా వ్యవహరించనున్నారు . ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందడంతో పట్టణాభివృద్ధి సంస్థలో తదుపరి కార్యాచరణ పై కలెక్టర్ దృష్టి సారించనున్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,జులై 10:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానల ఏర్పాటు కోసం వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ దవాఖానల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, అవసరమైన మందులు సకాలంలో అందించడంతో పాటు ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే వివరించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ఘనంగా వనమహోత్సవం

**మీడియా టుడే గరిడేపల్లి జూలై 10:**



మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా సర్పంచ్ ఫోరముల అధ్యక్షుడు రామంజిగౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణ పాటశాల రోడ్డు పక్కన ఉపాధి కూలీలు వివిధ మొక్కలను నాటారు వేప రావి మారేడు పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను సుమారు 1000 మొక్కల వరకు నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ రామంజిగౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని మంచినీటి ఎద్దడి లేకుండా గ్రామ శివారులో ఉన్న ఇండ్లకు అందేలా కృషి చేస్తున్నామన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సారధ్యంలో ప్రతి బజారుకు సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నామని అన్నారు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత వైస్ ప్రెసిడెంట్ పెదమర్తి నాగరాజు వార్డు మెంబర్స్ ఉపాధి కూలీలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మంగంపేటలో జోరుగా SIR ఓటరు నమోదు ప్రక్రియ



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూలై 10:** ప్రత్యేక ఓటరు నమోదు (ా×=) ప్రక్రియలో భాగంగా జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ఎన్యుమరేషన్ ఫారాలు నింపించడంలో ప్రజలకు సహకరించారు. ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్ మన్నే మనసా, కాంగ్రెస్ నాయకులు మన్నే రఘు , రూపేరావు దిలీప్, బీఆర్ఎస్ నాయకులు మాచబోయిన శ్రీశైలం, మాచబోయిన శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకుని ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఓటు హక్కు అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, ఎలాంటి సందేహాలున్నా బీఎల్వోలు, సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.గ్రామ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు అన్ని పార్టీలు కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో చెత్త రాజ్యం

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 10 న్యూస్,**

బాలాపూర్ 62వ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ మెయిన్ రోడ్డుపై ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నా... సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదు.దోమలు, ఈగలు, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. మా డిమాండ్లు మల్లాపూర్ మెయిన్ రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలి. ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి. చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మానండి... వెంటనే చర్యలు తీసుకొని మల్లాపూర్‌ను పరిశుభ్రంగా మార్చండి. బడంగ్‌పేట్ డీసీ ఉన్నారా...? లేరా...ప్రజల సమస్యలు కనిపించడం లేదా..ప్రజల ఆరోగ్యం కంటే మీ నిర్లక్ష్యమే ముఖ్యమా.. సిల్వేరి సాంబశివ బీఆర్ఎస్ నాయకుడుబాలాపూర్ 62వ డివిజన్

# విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందాలి

**విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు,పలకలు పంపిణీ చేస్తున్న జోగు అరవింద్ రెడ్డి**



**మీడియా టుడే గరిడేపల్లి, జూలై 10:**
విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందాలని పొనుగోడు గ్రామ ఉప సర్పంచ్, జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్ రెడ్డి అన్నారు. స్వర్గీయ జోగు పిచ్చిరెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువ గలిగిన నోటు పుస్తకాలు, పలకలు,పెన్నులు, పెన్సిళ్లు, తదితర సామాగ్రి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా జోగు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందించే ఉద్దేశంతో వారిని ప్రోత్సహించేందుకు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు,పలకలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు సహాయం చేయడం తమ సామాజిక బాధ్యత అని, భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఇలానే కొనసాగిస్తామన్నారు. ఫౌండేషన్ సామాజిక సేవను ఉపాధ్యాయులు విద్యార్థులు ముక్తకంఠంతో అభినందించారు ఈ కార్యక్రమంలో.ప్రధానోపాధ్యాయులు వై.నర్సకుమారి, సి హెచ్. వెంకటరెడ్డి, ,ఉపాధ్యాయులు,సందీప్, శ్రీనివాస్, ప్రభాకర్, జ్యోతి,కోటేశ్వరరావు, సుధాకర్, పురుషోత్తం, కృష్ణారెడ్డి,గ్రామ యూత్ మంగ శివ, రవి, కార్తీక్,ఘని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆచార్య నిరంతర ప్రశిక్షణా వర్గం ప్రారంభం.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 10 :**
శ్రీ సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ విభాగ్ స్థాయి ప్రాథమిక మరియు శిశువాటిక ఆచార్యుల కోసం రెండు రోజుల నిరంతర ప్రశిక్షణా వర్గ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, కార్యదర్శి మెచినేని దేవేందర్ రావు, శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, విభాగ్ ఉపాధ్యక్షులు కోట లక్ష్మారెడ్డి, పాఠశాల సంయుక్త కార్యదర్శి కొత్తూరు ముకుందం, జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి బాజోజు శ్రీనివాస్ పాల్గొని ఆచార్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడంలో ఆచార్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, ప్రతి ఆచార్యుడు సమాజ నిర్మాణంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ శిక్షణా వర్గలో బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల మనోవిజ్ఞానం, విలువల ఆధారిత విద్య, కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించబడింది.కార్యక్రమంలో విభాగ్ పాఠశాల ప్రధానాచార్యులు, 160 మంది ఆచార్యులు, విద్యాపీఠం బాధ్యులు పాల్గొన్నారు అని నిర్వాహక పాఠశాల ప్రధానోద్యాయులు మోర రణధీర్ తెలిపారు.

# కాంగ్రెస్-బీఆర్ఎస్ కుట్రలు ఫలించవు

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే: కోలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 10 న్యూస్** మహేశ్వరం, జూలై 10: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని రాజకీయ కుట్రలు పన్నినా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకోలేవని బీజేపీ రాష్ట్ర సహకార విభాగం కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అప్పులు, ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ప్రజల విశ్వాసం బీజేపీపైనే ఉందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని బీజేపీ రాష్ట్ర సహకార విభాగం కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డిగారు అన్నారు.

# రూ. 3.50 కోట్లతో ఎల్ఐసీ రిటైర్డ్ ఉద్యోగి పరార్

## -ఆందోళనలో ఎల్ఐసి ఏజెంట్లు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 10 :** నిజామాబాద్ ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి సుమారు రూ. 3.50 కోట్లతో ఓఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి పరారయ్యాడు. ఈ ఘటన నగరంలో కలకలం సృష్టించింది. నగరంలోని ఎల్ఐసీ కార్యాలయంలో పనిచేసిన హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ ఇటీవల రిటైర్ అయ్యాడు అయితే ఆయన గత రెండేళ్లుగా ఎల్ఐసీ ఏజెంట్ల వద్ద, కార్యాలయంలోని ఉద్యోగుల వద్ద అప్పులు చేశాడు వారందరికీ రిటైర్మెంట్ అయిన మరుసటి రోజే డబ్బులు ఇస్తానని హామీ ఇచ్చాడు ఇలా తనకు తెలిసిన రూరల్ ఎల్ఐసీ ఏజెంట్ల వద్ద రూ.లక్షల్లో వసూలు చేశాడు. సదరు ఉద్యోగి రిటైర్మెంట్ అయిన రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు అందరి వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు అప్పుగా తీసుకున్న సదరు హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ జూన్ 30వ తేదీన ఎల్ఐసీ కార్యాలయంలోనే తన రిటైర్మెంట్ ఫంక్షన్ను గ్రాండ్గా నిర్వహించాడు అందరికీ రిటైర్మెంట్ డబ్బులు రాగానే అప్పులు తీర్చేస్తానని మాట ఇచ్చాడు జూలై 1వ తేదీన అకౌంట్లో డబ్బులు పడగానే వాటిని డ్రా చేసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోయాడు దీంతో అప్పటివరకు డబ్బులు చెల్లిస్తాడని ఆయనపై ఆశలు పెట్టుకున్న ఏజెంట్లు, తోటి ఉద్యోగులు హతాశులయ్యారు. అయితే ఈనెల 2వ తేదీన ఫోన్ ఆన్ చేసిన సదరు రిటైర్డ్ ఉద్యోగి అందరికీ డబ్బులు కట్టే పరిస్థితుల్లో లేనని 20శాతం మాత్రమే ఇస్తానని చెప్పడంతో అందరూ ఆ కమిట్మెంట్కు ఓకే అయ్యారు. అనంతరం ఆయన తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి కనిపించకుండా పోయాడు అయితే సదరు రిటైర్డ్ ఉద్యోగి ముందస్తు ప్రణాళిక ప్రకారం తన ఇల్లు, పొలాలను విక్రయించినట్లు సమాచారం నగరంలోని పంచముఖి హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న తన ఇంటిని, అలాగే



భూములను ఎవరికీ తెలియకుండా అమ్మేశాడు. ఇదంతా ప్రణాళిక ప్రకారం చేశాడని ఏజెంట్లు ఆరోపిస్తున్నారు. రిటైర్మెంట్ డబ్బులు పడగానే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోవడంతో ప్రస్తుతం ఏజెన్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. దీనిపై ప్రస్తుతం పోలీసులు సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ తిప్పర్తి యాదయ్య జన్మదిన వేడుకలు

- పూలగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన నాయకులు
- సేవా స్ఫూర్తిని కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు
- మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్ష

**ఉప్పల్, జూలై 10 (మీడియా టుడే ప్రతినిధి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ జాయింట్ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని తార్నాక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉప్పల్ నియోజకవర్గం ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు కొరపాక అంజి మాదిగ, తెలంగాణ విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మోహన్, మురళి తదితరులు పూలగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ తిప్పర్తి యాదయ్య బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్న అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని, ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం



కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో సంవత్సరాలు ఆనందంగా జరుపుకోవాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పిట్లం విద్యార్థి ఎంపిక



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం,జూలై 10**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన 4వ తెలంగాణ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ (ఖ-14, ఖ-16, ఖ-18 ఢ ఖ-20 బాలబాలికలు) లో పిట్లం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ 9వ తరగతి విద్యార్థి బర్ధాల్ శ్రీకాంత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 18న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి. సంజీవులు తెలిపారు. విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవిసింగ్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్‌ను అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, పిట్లం మండలానికి, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వెంకటాపూర్ (బి.జి)లో గ్రామసభ

## అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై తీర్మానాలు

**జగదేవపూర్ :జూలై10, (మీడియా టుడే)**



జగదేవపూర్ మండలంలోని వెంకటాపూర్ (బి.జి) గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ పరమేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారుఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో వెంకటాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం, ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు, వివిధ గ్రామ కమిటీల ప్రతినిధులు, బాలవికాస జిల్లా కోఆర్డినేటర్ రమేష్, మండల కోఆర్డినేటర్ రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిట్లంలో ప్రత్యేక ఎస్ఐఆర్ ఫారం ఫిల్అప్ కార్యక్రమం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం,జూలై 10**: పిట్లం మండల కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (SIR) ఫారం ఫిల్అప్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్వో మహేందర్ పరిశీలించి, ప్రజలకు అవసరమైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎమ్మార్వో సత్యనారాయణ గౌడ్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్త చెరువు రాధ పాల్గొని, ప్రజలకు ఫారాలు నింపడంలో సహకారం అందించారు. కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

# జగదేవపూర్ గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం



**జగదేవ్ పూర్ ,జూలై10:(మీడియా టుడే)** జగదేవపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ నిర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నిర్మల మాట్లాడుతూ, ఓటరు జాబితాలో అనర్హులు, మరణించినవారు, డూప్లికేట్ పేర్లను తొలగించి, కొత్త ఓటర్లను నమోదు చేయడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని నిర్ధారించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆరీఫ్, జీపీఓ, ఉప సర్పంచ్ మచ్చ గణేష్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని ప్రజలందరి భాగస్వామ్యంతో పక్కాగా నిర్వహించాలని చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు




**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 10**
శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని 26వ వార్డు (టీచర్స్ కాలనీ)లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జ్వరాల నివారణపై అవగాహన కల్పిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంలో ఫీవర్ సర్వేలను వేగవంతంగా నిర్వహించి, జ్వరం లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అన్ని రకాలుగా పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించరు. అనంతరం అక్కడే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయడంతో పాటు, మరణించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి సంబంధిత రికార్డులను సకాలంలో సేకరించి సమర్పించాలని బూత్ లెవల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితత్వంతో ఉండేలా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ఓటర్ల వద్దకు వెళ్లి ఫారం పూరించడం రాని వారికి స్వయంగా నింపడంపై అవగాహన కల్పించాలన్నారు. పూరించిన ఫారంలను వేగంగా సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం,జూలై 11, 2026

# ఎప్పటి నుంచో ఓటరు జాబితాలో పేరు ఉంది కదా అని ధీమాలో ఉండొద్దు

**పూరించిన ఎన్యూమరేషన్ ఫారం జూలై 24 లోపు తిరిగి ఇవ్వకుంటే ఓటరు జాబితాలో పేరు తొలగించబడతాయి**

**బి.ఎల్.ఓ లు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని యుద్ధప్రాతిపదికన డిజిటలైజేషన్ చేయాలి**

**ఎస్.ఐ.ఆర్ పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి జూలై 10**

జిల్లాలో ఉన్న ఓటర్లు ఇప్పటికే మా పేర్లు జాబితాలో ఎప్పటినుంచో ఉందని ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వకుండా ఉంటే జాబితాలో ఓటరుగా పేరు తొలగించబడ తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఓటర్లను సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొనసాగుతున్న ప్రక్రియ పై న్యూ ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సెక్రెటరీ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్ గడువు జూలై 24 వరకు ఉందని, కానీ రాష్ట్రంలో ఇప్పటి వరకు 21.94 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తి అయ్యిందని చెప్పారు. మిగిలిన 14 రోజులు యుద్ధప్రాతిపదికన కనీసం రోజుకు 6 శాతం పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్లకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ వనపర్తి జిల్లాలో 22.01 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తి అయ్యిందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చాలా నెమ్మదిగా డిజిటలైజేషన్ జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది ఓటర్లు తమ ఓటు ఇప్పటికే జాబితాలో ఉంది కదా అని ధీమాతో ఉన్నట్లున్నారని, కానీ ఎస్.ఐ.ఆర్ అనేది ఓటరు జాబితా తొలి నుంచి ప్రారంభం అవుతుందని ఇంతకు ముందు జాబితా పూర్తిగా రద్దైపోయి కొత్త జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. బి.ఎల్. ఒ ల ద్వారా ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి బి.ఎల్.ఓ లకు ఇస్తే వాటిని మళ్ళీ డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున జిల్లాలోని ఓటర్లు వెంటనే ఫారాలను పూరించి వెంటనే తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. ఓటర్ల నుంచి తీసుకున్న ఫారాలన్ డిజిటలైజేషన్ చేయడానికి ఈరోజు నుండి ఒక్కో బి.ఎల్.ఓ వెంట ముగ్గురు వాలంటీర్లను నియమిస్తున్నట్లు తెలియజేశారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు కంప్యూటర్ ఆపరేటర్లు అందరు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పాల్గొని ఒక్కో బి.ఎల్.ఓ నుంచి రోజుకు కనీసం 100 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయాల్సి ఉంటుందని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారి నవీన్ కుమార్, రాష్ట్ర ఎలెక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ
# సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**

**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 10**

గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి జిపి యాప్ లో ప్రొఫైల్స్ అప్డేట్ చేసి ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వీబీ జి రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి పని దినాలు కల్పించాలని, తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అన్ని కార్యక్రమాలు అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా




పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని ఎన్యుమరేషన్ ఫారంలను పూరించడం, ఆన్లైన్ చేయడం వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీపీవో రఘునాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, ఇతర అధికారులు, ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు

# శాతవాహన ఫార్మసీ కళాశాలలో హ్యాండ్సమ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 10 :**

శాతవాహన విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో డిగ్రీ కళాశాలల 100 రోజుల విద్యా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా కె శ్రీశైలం అధ్యక్షతన జరిగగా ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్ , పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ ఔషధాలకు మొక్కలు కీలకమైనవని క్యాన్సర్ ఔషధాలకొరకు చేసే పరిశోధనలో మొక్కలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు.ప్రముఖ టాక్సానమిస్ట్ డా ఇ నరసింహ మూర్తి వక్త గా పాల్గొని ప్రసంగించారు. డా మూర్తి మాట్లాడుతూ మొక్కలు ఎన్నో ఔషధాలకు నిలయమని, ముఖ్యంగా సంక్లిష్ట సమ్మేళనాలతో కూడిన క్యాన్సర్ ఔషధాల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు. క్యాన్సర్ మందులను ఉత్పత్తి చేసే వివిధ మొక్కల గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ డా పి క్రాంతి రాజు మాట్లాడుతూ క్యాన్సర్ని లొంగదీసుకోవడం ఒక సవాలుగా స్వీకరించాల్సి ఉంటుందని, ఇందుకు మొక్కల పై అనేక ప్రయోగాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం స్థానికంగా దొరికే బిళ్లగన్నేరు ఆకుల నుండి క్యాన్సర్ రసాయనాలను వేరుచేసే ప్రక్రియను ప్రిన్సిపల్ డా శ్రీశైలం ప్రయోగశాల లో ప్రయోగాత్మకంగా వివరించారు. ముగింపు సమావేశం లో పాల్గొన్న అకడెమిక్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డా శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తరపున విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు 100 రోజుల కార్యక్రమం చేపడున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో నగరం లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల లకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

**గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి.**


**సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలి.**

**ఎన్ఎఫ్ బిఎస్ అమలులో జిల్లాకు రాష్ట్రంలోనే మొదటి స్థానం.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)**

గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే వివిధ నిధులతో పాటు వివిధ పన్నుల రూపంలోనీ జనరల్ ఫండ్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామపం చాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో నిధులను సక్రమంగా వినియోగించుకునేందుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక దోహదపడుతుందన్నారు. జూన్ మొదటి వారంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించినందున గ్రామాల్లో వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ ఎఫ్ బి ఎస్) కు జిల్లాలో ఇప్పటివరకు సుమారు 1600కు పైగా అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా, సుమారు 600 మందికి పైగా రూ.20 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో జిల్లా నిలిచిందన్నారు. పాఠశాలలకు మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినందున పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలకు, అవసరమైన గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తిస్తే పనులు ప్రారంభిం చవచ్చన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్ధిదారులను ప్రోత్సహించాలని,




కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు కూడా ప్రభుత్వం సహకరిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు తమ అధికార యంత్రాంగానికి సహకరించాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిపిఓ శ్రీకాంత్, డిఎల్పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సర్పంచులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ 50వ వార్షికోత్సవ వేడుకలకు టీపీసీసీ అధ్యక్షులుకు ఆహ్వానం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,జులై 10:**

హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో ఉన్న ఇస్కాన్ దేవాలయం (శ్రీ శ్రీ రాధా మదన్‌మోహన్ మందిర్)50వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వారి సతీమణినికి ఆలయ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేడుకల ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో రమ్యరావు పాల్గొన్నారు. ఒక ప్రముఖమైన, ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రం ఈ టెంపుల్. ఇది నాంపల్లి స్టేషన్ రోడ్డులో, జి. పుల్లారెడ్డి స్వీట్స్‌కు సరిగ్గా ఎదురుగా ఉంది. 1976లో స్థాపించబడి, శ్రీల ప్రభుపాదచే ప్రారంభించబడిన ఈ దేవాలయం



శ్రీకృష్ణునికి అంకితం చేయబడింది. ఇది నిత్య భక్తి, భగవద్గీత బోధనలు మరియు ధ్యానానికి ఒక ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది.

# 212 బూత్‌లో ఎనిమిరేషన్ ఫామ్స్ నింపడం జరిగింది



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 10 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 16వ సర్కిల్లో 58వ ప్రశాంతి హిల్స్ డివిజన్ 212 బూత్ లో ఎనిమిరేషన్ ఫామ్స్ దీూా భాస్కర్ తో దీజీూ పార్టీ దీూా 2 ఇంద్రావత్ రవి నాయక్ ఫామ్ నింపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ మీర్పేట్ క్లస్టర్ వన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు 58వ డివిజన్ ఇంచార్జి ప్రభాకర్ గార్లు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)**



ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల పట్టణంలోని 30వ వార్డు, రాతి బురుజు ప్రాంతం, పోలింగ్ స్టేషన్ నెంబర్ 260లో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ పురోగతిని సమీక్షించారు. ఫారాలు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని ఆదేశించారు.ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని సంప్రదించాలని, ఒక కుటుంబంలో ఒక సభ్యుడి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఫారాలు సమర్పించని కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా ఫాలోఅప్ చేయాలన్నారు. మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి, నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. బిఎల్ఓలు ఓటర్లతో మర్యాదగా వ్యవహరించి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో స్థానిక కౌన్సిలర్ చంద్రశేఖర్, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉపతహసిల్దార్ వరప్రసాద్, ఎన్నికల డీటీ ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి - కలెక్టర్ ప్రతిమాసింగ్

**క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పై**

**ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీట్ నిర్వహణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 10**

పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పై ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీరు ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లాలో పారదర్శకంగా చేపట్టాలని ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో , మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల సూపరింటెండెంట్ గఫార్, ఆర్డీవోలు, తాసిల్దారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గాయత్రి నగర్ గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 10 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ గాయత్రి నగర్‌లో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు నేడు సందర్శించి పరిశీలించారు. 2023 సంవత్సరంలో రూ.98 లక్షల నిధులతో ఈ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేయగా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు నేటికీ పూర్తికాక అసంపూర్తిగా మిగిలిపోయాయి. త్వరలో గ్రంథాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు, గ్రంథాలయ ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కార్యదర్శిని పిలిపించి, గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, కంప్యూటర్లు, విద్యుత్, తాగునీరు, పరిశుభ్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లు పూర్తయిన వెంటనే గ్రంథాలయాన్ని ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, బాల్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల రాజకీయాలకు ప్రజలు ముగింపు పలుకుతారు

**ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు అలవాటుగా మారింది**

**అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే - బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ప్రచారం.**

**కోదాడ ప్రజలు అబద్ధాలను కాదు... అభివృద్ధిని నమ్ముతున్నారు. - రాజకీయ ఆరోపణలతో కాదు... పనితీరుతోనే ప్రజల మద్దతు లభిస్తుంది.**

**ఆధారాలు లేని ఆరోపణలతో కోదాడ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్**



**కోదాడ, జూలై 10 (మీడియా టుడే)-:** కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పూర్తిగా అసహనానికి గురై, వరుసగా నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ మండిపడ్డారు.బొల్లం మల్లయ్య యాదవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని వారు స్పష్టం చేశారు.కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వరుసగా నిరాధార ఆరోపణలు చేయడం దురదృష్టకరం.ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించడానికి ఆధారాలు లేని విమర్శలు చేయడం ఆయన రాజకీయ సంస్కృతికి నిదర్శనం.ప్రభుత్వ భూములు, చెరువులు, మైనింగ్, ఆక్రమణలపై ఆయన చేసిన ప్రతి ఆరోపణ గత పాలనలో జరిగాయని అన్నారు.

**రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం**

ఎలాంటి ఆధారాలు లేకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం మాజీ ఎమ్మెల్యే స్థాయికి ఏమాత్రం తగదన్నారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా వాస్తవాలను అంగీకరించకుండా ప్రతిరోజూ కొత్త ఆరోపణలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.ప్రభుత్వ భూములు, చెరువులు, మైనింగ్ లేదా ఇతర అంశాలపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలకు నిజంగా ఆధారాలు ఉంటే వాటిని ప్రజల ముందుంచాలని సవాల్ విసిరారు.

**అభివృద్ధి కనిపించడం లేదా**

కోదాడలో నియోజకవర్గం లో వందల కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, తాగునీటి పథకాలు, గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి, సాగునీటి పనులు, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.
ప్రజలు ఈ అభివృద్ధిని ప్రత్యక్షంగా చూస్తుండగా, మాజీ ఎమ్మెల్యే మాత్రం అభివృద్ధి కనిపించనట్టుగా మాట్లాడటం ప్రజలను అవమానించడమేనని అన్నారు.

**ప్రజల తీర్పును గౌరవించాలి**

ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ప్రతి అంశంలో విషప్రచారం చేయడం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు తగదని హితవు పలికారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన నాయకుడు ఇప్పుడు సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవాలని ప్రయత్నించడం విచారకరమని పేర్కొన్నారు.

**దుష్ప్రచారంతో అభివృద్ధిని ఆపలేరు**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని, ఎలాంటి దుష్ప్రచారాలు ఆ అభివృద్ధిని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆధారాలు లేని ఆరోపణలు పై విరమించుకుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారినీ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారినీ, కోదాడ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బహిరంగ మద్యం సేవకు కమ్యూనిటీ సేవ

**- ఇద్దరిపై నాచారం పోలీసుల కేసు నమోదు - రెండు రోజుల స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సేవకు న్యాయస్థానం ఆదేశం - బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవ, మహిళల వేధింపులపై కఠిన చర్యల హెచ్చరిక**



**ఉప్పల్, జూలై 10 (మీడియా టుడే ప్రతినిధి):** బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించిన ఇద్దరిపై నాచారం పోలీసులు కేసు నమోదు చేసి, శుక్రవారం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచారు. రాఘవేంద్రనగర్‌కు చెందిన తాటికాయల సతీష్ (30), ఎరుకల బస్తీ, నాచారంకు చెందిన ఎం.డి. సల్మాన్ (25) బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, విచారణ అనంతరం న్యాయమూర్తి ఇద్దరికీ రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సేవ నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలను న్యాయస్థానం తీవ్రంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నాచారం పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారంకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వార్త ఈనాడు పత్రికలో వచ్చే సంక్షిప్త, స్పష్టమైన శైలికి దగ్గరగా రూపొందించబడింది.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 10**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు.శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ చేయకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పరిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతి మాసింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గఫార్ ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ జనాభా దినోత్సవం



**మహబూబ్‌నగర్ ప్రతినిధి. జూలై 10:-**
ప్రపంచ జనాభా దినము, జాతీయ నులిపురుగుల దినము కార్యక్రమములను పురస్కరించుకొని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు డిఎంహెచ్ఓ కార్యాలయ వద్ద అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. వీధులగుండా ర్యాలీ నిర్వహించిన అనంతరము బండ్ల గేరి కూడలి వద్ద మానవహారముగా ఏర్పడి బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కనీసం మూడు సం. లు ఉండాలని, బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని నినాదాల ద్వారా తెలియ జేశారు.ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. 2026 సంవత్సరానికి గాను, దీని ప్రధాన థీమ్ యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం - నేడు మరియు భవిష్యత్తు కోసం తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ నియంత్రణ, ఆరోగ్య సంరక్షణ, మరియు సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యాసంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు జనాభా నియంత్రణ మరియు వనరుల సద్వినియోగంపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆదివారం రోజు నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యాచరణను విజయవంతముగా నిర్వహించాలని ఆదేశించారు. 1-2సం. ల పిల్లలకు సగం ఆల్బెండజోలు మాత్రను, 2సం. లనుండి 19సం. ల పిల్లలకు 1ఆల్బెండజోలు మాత్రను భోజనం తర్వాత మింగించాలని తెలిపారు. ప్రతి అంగనివాడి, ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాలలు యందు ప్రతి విద్యార్థికి వేయాలని ఆదేశించారు. మాత్రలు వేయడము వలన జీర్ణాశయ ములోని నులిపురుగులు నశించి పిల్లల సర్వతోముఖా భివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమములో డా. శంకర్, డా. శివకాంత్, డా. పులి విద్య, డా. రాఘవేందర్, డా. తస్నీమా ఫర్హాత్, డా. మమత, డా. ప్రియాంక,హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నర్సింహ, ఎంపీహెచ్ఓలు సుభాష్, అశోక్ రాజ్, వరమ్మ, సీతారామ్ గౌడ్, సూపెర్వైజర్లు రమేష్,చంద్రశేఖర్, సూర్యకాంత్, శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గ్రామాలలో పూజా అధికారులు రౌడీ షీటర్స్, సస్పెక్ట్ లపై నిఘా ఉంచాలి.**

**పిర్యాదుదారుల పాజిటివ్ స్పందనే పోలీస్ పనితీరును తెలియజేస్తుంది, ఆ దిశగా మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలి.**

**ఎన్‌హెచ్-44 లో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు**




**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)** పిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని , ఎన్ హెచ్ 44 పై ప్రమాదాల నివారణకై విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, అధికారులకు, సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ శుక్రవారం ఇటిక్యాల పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొదటగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారెక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, అలాగే ఆస్తి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. పూజా అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాలన్న ముందస్తుగా తెలుసుకోనేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవేర్నెస్ పోలీసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, సహ్యోగ్ పోర్టల్, నాట్ గ్రిడ్ పోర్టల్ , ఐ.ఆర్.ఎం, ఎం.ఆర్.ఏ. పోర్టల్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉప యోగపడుతుందన్నారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కిలోమీటర్ల ఎన్‌హెచ్-44 రోడ్డు లో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి,రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు. రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. సిబ్బందికి ఆరోగ్య లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలిసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. చివరగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంట డిఎస్పి మొగులయ్య అలంపూర్ సీఐ ప్రదీప్ కుమార్ ఇటుకల ఎస్ఐ రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగర్ దొడ్డి ఆర్ ఆర్ సెంటర్‌లో వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 1 0)** గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలో నాగర్ దొడ్డి ఆర్ ఎ ఆర్ సెంటర్ గ్రామంలో నూతన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు నూతన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్ దొడ్డి ఆర్ ఎ ఆర్ సెంటర్ గ్రామంలో నిర్మాణం కావడం జరిగింది మౌలిక సదుపాయాలు కల్పనలో గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించుటకు 90 లీటర్ల వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు సౌకర్యం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సౌకర్యం కల్పించడం జరుగుతుంది అని అన్నారు భవిష్యత్తులో గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామము అదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి భీమిరెడ్డి, మైబగడ్డ చంద్రశేఖర్, బజీర్, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ నెం.13 తెరవాలి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుల వినతి**

**- త్వరలో చర్యలు చేపడతామని అధికారుల హామీ**





**ఉప్పల్, జూలై 10 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం ఇండస్ట్రియల్ ప్రాంతంలోని రోడ్ నెం.13ను వెంటనే తెరిచి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిలకనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచారం ఇండస్ట్రియల్ చైర్మన్, సంబంధిత కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. రోడ్ నెం.13లో గేటు మూసివేయడంతో చిలకనగర్ చౌరస్తాలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడి, విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులు, ఇండస్ట్రియల్ ప్రాంత కార్మికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు వివరించారు. దీంతో ప్రతిరోజూ గంటల కొద్దీ సమయం వృథా అవుతోందని తెలిపారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను పరిశీలించి, రోడ్ నెం.13ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఇదే వెర్షన్ ఈనాడు జిల్లా పేజీ వార్త పరిమాణానికి చాలా దగ్గరగా ఉంటుంది. వార్త చిన్నగా, స్పష్టంగా, ప్రభావవంతంగా కనిపిస్తుంది.

# గద్వాల జిల్లాలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**నాగరాజు (జూలై 10)**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి పర్యటనతో పాటు, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) పనులలో అధికారులు నిమగ్నమై ఉన్నందున ఈనెల 13వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని సూచించారు.

# వెంకటేశ్వర చేనేత సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**మీడియా టుడే వలిగొండ జూలై : 10**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోర్నేపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన శ్రీ వెంకటేశ్వర చేనేత సహకార సంఘం ఎన్నికలలో గెలుపొందిన నూతన కమిటీని ప్రభుత్వ అధికారి దుర్గ హాజరై నూతన కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణస్వీకారంలో శ్రీ వెంకటేశ్వర చేనేత సహకార సంఘం గోర్నేపల్లి గ్రామ అధ్యక్షులుగా తాటి రాము, ఉపాధ్యక్షులుగా బొమ్మ కృష్ణ, కార్యదర్శి మిర్యాల గోవర్ధన్, కోశాధికారి మిరియాల శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా మిరియాల దామోదర్, మిర్యాల విజయ్ కుమార్, అంద వేణు, మిరియాల అండాలు, చల్లమల్ల రాజేశ్వరి లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షురాలు పడమటి మమత, టేకుల సోమవారం సర్పంచ్ నాగారం సర్పంచ్ ఎం.డి సలీం, ఎంపీటీసీ వివిధ నాగేశ్వర్, స్థానిక నాయకులు కలుకూరు నరసింహ, పిట్టల ఆంజనేయులు, పెద్దగోని మల్లేశం, రణపాక శంకరయ్య, మిరియాల అంజయ్య, జిల్లా చంద్రయ్య తో పాటు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల బంద్ విజయవంతం




మీడియా టుడే అచ్చంపేట (జూలై 10): ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట పట్టణంలో చేపట్టిన పాఠశాలను కళాశాలల బంద్ విజయవంతంగా ముగిసింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంధు నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆ సంఘం నాయకులు సైదులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ పేరిట రైతులపై ఆర్థిక భారం: కొత్తపేట సర్పంచ్ జ్యోతి మహేష్

**జగదేవ్ పూర్ :జూలై 10, (మీడియా టుడే)**




ప్రభుత్వం యూరియా బస్తాల బుకింగ్‌ను మీ సేవ కేంద్రాల ద్వారా తప్పనిసరి చేయడంతో రైతులపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని కొత్తపేట గ్రామ సర్పంచ్ జ్యోతి మహేష్ విమర్శించారు. ఒకవైపు మీ సేవ ఛార్జీలు, మరోవైపు యూరియా ధర, అదనంగా ఆటో రవాణా ఖర్చులు చెల్లించాల్సి రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే వర్షాభావం, సాగునీటి సమస్యలతో నష్టపోతున్న రైతులపై ప్రభుత్వం మరింత భారం వేయడం దురదృష్టకరమన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యమని చెప్పే ప్రభుత్వం, రైతులపై భారాలు మోపే నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు జ్యోతి మహేష్ తెలిపారు.

# ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 10**

ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం రోజున వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులకు సూచించారు.ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు .ఆస్తి నేరాలు చోరీలు,గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటు లో, ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు

# మహేశ్వరం నియోజకవర్గంలో వందల సంఖ్యలో హిందూ అమ్మాయిల గల్లంతు కేసులు - శ్రీరాములు అందెల

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 10 న్యూస్,**



ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ, రోహింగ్యాల అంశాలపై హైదరాబాద్ సిపి సజ్జనర్ గారికి వినతిపత్రం అందజేసిన శ్రీరాములు అందెలమహేశ్వరం నియోజకవర్గంలో ూ×= ప్రక్రియ, అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ అమ్మాయిల గల్లంత కేసుల అంశాలపై ఈరోజు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు మరియు భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిరంజన్ యాదవ్ గారితో కలిసి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గారు హైదరాబాద్ సిపి గౌరవనీయులు సజ్జనర్ గారిని బంజారాహిల్స్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూసమస్యాత్మక బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా బీఎల్ఓలు, బీఎల్ఏలకు తగిన భద్రత కల్పించి ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల స్థావరాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని సీపీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ యువతుల గల్లంతుకు సంబంధించి కేసులు నమోదయ్యాయని, ఈ కేసులపై వేగవంతమైన మరియు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని సీపీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలి**

**భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ**



**ములుగు జిల్లా జూలై10(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఎన్నికల అధికారులను ఆదేశించారు.శుక్రవారం న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంపై భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.06 శాతం పూర్తయిందని, డిజిటలైజేషన్ ప్రక్రియ 33.31 శాతం పూర్తయిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.ప్రతి బీఎల్ఓ రోజుకు కనీసం 15 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి బీఎల్ఓకు ముగ్గురు వాలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేసి సహకారం అందించాలని సూచించారు. అలాగే ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల సూపరింటెండెంట్ సలీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూలై 24 నాటికి 100 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

**భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 10 :**




ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్. పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి చాలా తక్కువగా ఉందని పేర్కొంటూ, ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట వాలంటీర్ల సహకారం వినియోగించుకోవాలని సూచించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని తెలిపారు. అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని, అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీరును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసుకోవాలని, దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు.పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగతి సాధిస్తున్నాయని అభినందించారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణలు కార్పొరేట్ పాఠశాలలో ఎందుకు?

**- ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఎస్ఆర్పీ శిక్షణలపై ఏఐవైఎఫ్ ఆందోళన**

**- శిక్షణలను రద్దు చేసి డీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**ఉప్పల్, జూలై 10 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న ఎస్ఆర్పీ శిక్షణలను నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించడం అప్రజాస్వామికమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. శుక్రవారం పాఠశాల ఎదుట నిరసన చేపట్టి, శిక్షణా కార్యక్రమాలను వెంటనే రద్దు చేయడంతో పాటు వాటిని నిర్వహించిన మేడ్చల్ జిల్లా డీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలోని శిక్షణా సంస్థలు ఉండగా ప్రైవేట్ పాఠశాలను ఎంపిక చేయడం ప్రభుత్వ విద్యా వ్యవస్థను అవమానించడమేనన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన విద్యాశాఖ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని విమర్శించారు.జూలై 9 నుంచి 11 వరకు జరుగుతున్న ఎస్ఆర్పీ శిక్షణా కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయాలని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను శిక్షణా కేంద్రంగా ఎంపిక చేసిన ప్రమాణాలు, అనుమతులు, వ్యయ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసనలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశలన్నీ కర్ణాటక జలాశయాల పైనే

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)**



కర్ణాటక జలాశయాలపైనే తెలుగు రాష్ట్రాల ఖరీఫ్ ఆశలు మహారాష్ట్ర లో భారీగా కురుస్తున్న వర్షాలుఅల్మటి డ్యాంకు భారీగ వరద రాక కృష్ణా బేసిన్‌లో ఆలస్యంగా ప్రారంభమైన వరదలు నిరాశపరిచిన జూన్.. జూలై, ఆగస్టు పైనే ఆశలు ఎగువన భారీ వర్షాలు కురిస్తేనే జూరాల, శ్రీశైలం, సాగర్‌కు వరద తెలుగు రాష్ట్రాల సాగు, తాగునీటి భవితవ్యానికి కీలకమైన కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో ఎట్టకేలకు వరద కదలికలు కనిపిస్తున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా జూన్ నెలలో వర్షాభావ పరిస్థితులు ఎదురై, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 40 రోజులు గడిచినా కృష్ణా ప్రాజెక్టులు వెలవెలబోయాయి. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, కర్నూలు, గుంటూరు జిల్లాల రైతాంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. అయితే, గత వారం రోజులుగా మహారాష్ట్ర, కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు ఇప్పుడు అన్నదాతల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి.

# గద్వాల జిల్లాలో 14వ తేదీ జాబ్ మేళా

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)**



జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలలో కోర్సులు (మీూ,వీూఎఔ,జు ూచీఱ ూశ్రీశ్రీ జశీఝఱశీఱుశ్రీ ఎశీబతీంవం) ఈ సంవత్సరాలలో (2023-24,2024-25,2025-26) పూర్తిచేసిన విద్యార్థులు ఈనెల 14వ తేదీన మంగళవారం రోజు మహబూబ్నగర్ ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో అప్రెంటిషిప్ జాబ్ మేళా నిర్వహించబడుతుంది కావున ఇట్టి జాబ్ మేళాకు జోగులాంబ గద్వాల్ జిల్లాలో లోని ఒకేషనల్ విద్యార్థు లందరూ మీ యొక్క సర్టిఫికెట్స్ తీసుకొని హాజరు కాగలరని ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగులాంబ గద్వాల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు

# అభ్యుదయ రైతు శేషు కుమార్ కు ఘనంగా సన్మానం

**నడిగూడెం, జూలై 10(మీడియా టుడే)-:**



ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు లో శుక్రవారం మత్స్య పరిశోధన స్థానం ఆధ్వర్యంలో జాతీయ మత్స్య రైతు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వాసికర్ల శేషు కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ దీప సుమ, ఖమ్మం జిల్లా నాబార్డ్ డీడీఎం ఎన్ సునీత్ కుమార్, పాలేరు మత్స్య పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ శ్యాంసుందర్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్, పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ రవీందర్, సిబ్బంది, మత్స్య రైతులు పాల్గొన్నారు

# రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి

**కుల్కచర్ల(మీడియా టుడే) జూలై 10**



రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు మండల కేంద్రంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ యార్డ్ కార్యాలయ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, మార్కెట్ యార్డ్ కార్యాలయ భవనం నిర్మాణంతో రైతులు, వ్యాపారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 10**



వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అదనపు కలెక్టర్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్స గురించి అదనపు కలెక్టర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, భోజనం క్రమం తప్పకుండా అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారుకార్యక్రమంలో జిలా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

# రుద్రారంలోని గణేష్ గడ్డ గణేష్ దేవాలయంలో మొదటిసారిగా బహిరంగ టెండర్లు

**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 10 :**



పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో శ్రీ గణేష్ దేవస్థానం రుద్రారం గ్రామంలో మొట్టమొదటిసారిగా దేవస్థానం ఎక్స్పెండిచర్ సీల్డ్ టెండర్లు బహిరంగంగా నిర్వహించారు. బహిరంగ టెండర్లు అన్నసంతాపనకు, వంట చెరుకు గాను బి.శివరాములు రుద్రారం వాసులు, అన్నసంతర్పణకు కూరగాయలు సరఫరా ఎస్ లక్ష్మణరావు సంగారెడ్డి, చలువ పందిర్లు ఎం సాయి ప్రసాద్ కోహిర్, టెంట్ సామాగ్రి గాజుల భాస్కర్ రుద్రారం, ఔట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బంది సరఫరాన కు సువర్ణ సెక్యూరిటీ సర్వీస్, రామచంద్రాపురం నిత్య పూజకు పూలు, పూలదండలు సరఫరా టి శ్రీనివాస్ సంగారెడ్డి వాసులు దక్కించుకున్నారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ప్రదక్షణ మండపంలో 32 గణపతుల నిర్మాణం దాతల సహాయంతో చేయుటకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శర్మ, ఆలయ ఈవో ఎన్ లావణ్య, దేవస్థానం చైర్మన్ అల్లం రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పీ నర్సింలు, కే కృష్ణవేణి, బి మంజుల, ఏ నాగరాజ్ గౌడ్, జే సంతోష్ శర్మ, పీవీ నరసింహులు, బి జ్ఞానేశ్వర్, పి నారాయణ, పి ఆదిత్య రెడ్డి, పి రుక్మారెడ్డి, ఎన్ నరసింహారెడ్డి, పి మధుసూదన్ రెడ్డి, ఏ నరసింహ గౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేర్చడమే సర్పంచ్ కార్యదర్శి వీధి



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 10):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేర్చడమే సర్పంచ్ కార్యదర్శుల విధి నిర్వహణ అని టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రణాళిక 2026 పై సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మన గ్రామాలను ప్రగతి పథంలో నడిపించే ఇద్దరు ముఖ్యమైన పిల్లర్లు---సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి అని మీరిద్దరూ కలిసికట్టుగా పనిచేస్తేనే 'గ్రామ స్వరాజ్యం' సాధ్యమవుతుందని. ఈ శిక్షణ కార్యక్రమం కేవలం ఒక క్లాస్ కాదని మన మండలాల, మన గ్రామ పంచాయతీల భవిష్యత్తుకు పునాదని అన్నారు. మీరు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక బలమైన వారధి. ప్రభుత్వ నిబంధనలు, నిధుల నిర్వహణ మరియు సాంకేతికతపై పూర్తి అవగాహన పెంచుకుని, సర్పంచ్‌లకు అండగా నిలవాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చడం. సర్పంచ్ ఆలోచన ---కార్యదర్శి విధి నిర్వహణ ఈ రెండూ కలిస్తేనే మన అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతుందని సర్పంచ్ మరియు ఉన్నతాధికారుల (ఎంపీఒ, ఎంపీడీఓ) మధ్య సమన్వయకర్తగా వ్యవహరించడం. సమయపాలన ఢ పారదర్శకత: ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా జీవో (జీవో) ల ప్రకారం పనిచేయడం. ప్రతి గ్రామంలో 'గ్రామ సభ' నిర్వహించి ప్రజల భాగస్వామ్యంతోనే 2026 ప్రణాళికలు సిద్ధం చేయాలని. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం మరియు ఉపాధి హామీ (ఎంజైరేగ్స్) నిధులను గ్రామ అభివృద్ధికి అనుసంధానించడం జరిగిందన్నారు.

# ఫారాలు నింపాలి డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వేములవాడ ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే : జూలై 10**

ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలి.. డిజిటలైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ )ప్రక్రియ లో భాగంగా వేములవాడ పట్టణంలోని 25 వార్డు లోని 178 పోలింగ్ బూత్, 27 వార్డు 160 పోలింగ్ బూత్ లో ఎన్యూమరేషన్ ఫారాలు బూత్ లెవల్ అధికారి నింపుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఆన్లైన్ లో 2002 వివరాలు ఎలా తీసుకుంటున్నారు? యాప్ లో వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ)లు ప్రతి రోజూ 100 ఎన్యూమరేషన్ ఫారాలు నింపేలా లక్ష్యం నిర్ణయించుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా, గ్రామాల్లో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, వార్డు ఆఫీసర్లు ఇతర అధికారులు వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు. ఈ శనివారం ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలు పక్కాగా నింపాలని, ఆదివారం అన్ని ఫారాలు తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఫారాలు నింపడం, డిజిటలైజేషన్ లో వెనుకబడి ఉన్న బీఎల్ఓలకు సహాయకులను నియమించి.. ప్రక్రియ వేగంగా పూర్తి



అయ్యేలా చూడాలని ఆదేశించారు. పరిశీలనలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన పాఠశాలకు శాశ్వత గుర్తుగా పూర్వ విద్యార్థి ఔదార్యం

**పాఠశాల అభివృద్ధికై రూ. 5 లక్షల విరాళం - ఆదర్శంగా నిలిచిన ప్రముఖ సీఏ సంగాల మహేశ్వర్ రెడ్డి**

**ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ఐదు లక్షల విరాళం**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 10)**

గద్వాల మండలం సంగాల గ్రామానికి చెందిన పెద్ద హనుమంతురెడ్డి, నారాయణమ్మ ల నాలుగవ కుమారుడు మహేశ్వర్ రెడ్డి తను చదువుకున్న పాఠశాల పట్ల ఉన్న ప్రేమ, కృతజ్ఞతలకు గుర్తుగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు అయిదు లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి శనివారం ఉదయం పాఠశాలలో గద్వాల మీూా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా జప్త్రవనబవ ను అందజేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ అయిన సంగాల మహేశ్వర్ రెడ్డి తన ప్రాథమిక విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు సంగాలలో, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు బాలుర ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్‌డిగ్రీ మహారాణి అది లక్ష్మీదేవి కళాశాలలో పూర్తి చేయడం జరిగిందన్నారుమొత్తం విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పూర్తి చేసి ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కృషి చేసిన తన సోదరులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డితో పాటు గురువులు బి. ఎస్.రవి(=వీం +ఎవీ), రామన్ గౌడ్(తెలుగు పండిట్), రవికుమార్(=ం +ఎవీ), కామర్స్ రమేష్ గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు కోసం సహాయం చేయడం గర్వంగా ఉందన్నారు ఇటువంటి సేవాభావం సమాజానికి స్ఫూర్తిదాయకం గా నిలుస్తుందని ఆయన మిత్రులు అన్నారు

# రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో సిరిసిల్ల జిల్లా పోలీసుల ఉత్తమ ప్రతిభ

## క్రీడాకారులను,పోలీస్ అధికారులను , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 10**

మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జులై 07 నుండి 09 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 03 పతకాలు ( యోగ లో రిజర్వ్ కానిస్టేబుల్ దేవారాజ్ గోల్డ్ మెడల్, ఆర్మ్ రెజిలింగ్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, పవార్ లిఫ్టింగ్ లో ఆర్మ్డ్ కానిస్టేబుల్ సంతోష్ సిల్వర్) సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ వేదిక జరిగిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ( సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్.ఐ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు శేఖర్, హరీష్, కిరణ్ లను అభినందించారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సిరిసిల్ల రూరల్ నాగేశ్వరరావు, ఆర్ఐ అడ్మిన్ సురేష్, ఎస్ఐ లు రమాకాంత్ బోయినిపల్లి, లక్ష్మణ్ వీర్నపల్లి సిబ్బంది పాల్గొన్నారు.





# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సక్సెస్

## ఉత్తరంగా విద్యాసంస్థలను కాపాడాలి- విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 10):**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ హైస్కూలు, ప్రైమరీ స్కూలు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రాఘవేందర్ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి బడ్జెట్లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించాలని, మధ్యాహ్నం స్కూల్ భోజనంలో ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలు అక్షయపాత్ర ఇస్కాన్ మున్నా లాంటి సంస్థలకు ఇవ్వొద్దని, మహిళ సంఘాలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల మూసివేత ధోరణిని అడ్డుకుంటామని ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మా నియోజకవర్గానికి కూతవేటు దూరంలో ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈ నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి తీరాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే



**మీడియా టుడే అచ్చంపేట (జులై 10):**

సర్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం పై నాయకులకు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు, మండలాల అధ్యక్షులతో శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంపై కూడా విస్తృతంగా సమీక్ష నిర్వహించి, పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై పార్టీ బలోపేతం ఐ ఎన్ టి యూసి సంస్థాగత అభివృద్ధి, అలాగే సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి

**ఆర్థిక సంఘం నిధులు, వీబీజీ రాంజీని సద్వినియోగం చేసుకోవాలి**

**తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పక్కాగా వసూలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సిరిసిల్లలో శిక్షణ**





**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే, జూలై 10**

జిల్లాలోని ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంతకుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నాలుగు రకాల చెత్త బుట్టలు ప్రదర్శనలో పెట్టారు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో కనీస వసతుల కల్పన, గ్రామంలో మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల ప్రకారం వినియోగించాలని తెలిపారు. వీబీజీ రాంజీ కింద వివిధ పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్ ఇతర ప్రభుత్వ శాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కింద గ్రామాభివృద్ధికి సంబంధించిన పథకాల వివరాలు తెలుసుకొని దానికి అనుగుణంగా తమ గ్రామంలో పనులు చేసుకోవాలని తెలిపారు. వీబీ జీ రాంజీ కింద ప్రతి వర్షం నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర పనులు చేసుకోవచ్చని తెలిపారు. శ్రీ నిధి కింద స్వయం ఉపాధి పథకాలు అమలు చేసే అవకాశం ఉందని వివరించారు. గ్రామంలోని నీటి ట్యాంకును శుభ్రం చేయించాలని, మురుకు కాలువలు నిత్యం శుభ్రం చేయించాలని, నీటి సరఫరాను చేయించాలని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని ఆదేశించారు. వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు టైఫాయిడ్, డెంగ్యూ నియంత్రణ సాధ్యమని వెల్లడించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి ఇంట్లో మంగళవారం , శుక్రవారం డ్రైడే పాటించేలా చూడాలని గ్రామ స్థాయి అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని నిల్వ నీటిని పారబోయాలని సూచించారు. వర్షం కురిసిన మరుసటి రోజు సైతం నీరు నిలువ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి నాలుగు రకాల చెత్త బుట్టలు ఇవ్వాలని, దానికి అనుగుణంగా చెత్తను సేకరించాలని తెలిపారు. మంచినీటి లోనే డెంగ్యూ దోమలు పెరుగుతాయని తెలిపారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని ఆదేశించారు. గ్రామంలోని ఫాగింగ్ మిషన్ తో నిత్యం అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అయినా తీరు మారకపోతే జరిమానా విధించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు వివిధ గ్రాంట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి, వివిధ పనులకు మంజూరు అవుతాయని వెల్లడించారు. గ్రామపంచాయతీ సైతం తమ పరిధిలోని అన్ని ఇళ్ల నుంచి ఇంటి పన్ను వసూలు చేయాలని, అన్ని వ్యాపార సముదాయాల నుంచి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో నేపథ్యంలో వర్షపాతం తక్కువ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు రైతులు పంటలు సాగు చేసేలా సూచనలు చేయాలని పేర్కొన్నారు. స్వల్ప కాలిక పంటలు కూరగాయలు, పప్పు ధాన్యాలు,ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాలలో యూరియా బుకింగ్ సదుపాయం రూ10 సేవా రుసుముతో అందుబాటులో ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్



**భూపాలపల్లి మీడియా టుడే జూలై 10:**

మీసేవ కేంద్రాల్లో యూరియా బుకింగ్ రూ.10 సేవా రుసుముతోముందస్తు బుకింగ్ సదుపాయం.ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మీసేవా కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సేవలను అందుబాటులోకి తీసు కొచ్చినట్లుఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు.రైతులు తమ సమీప మీసేవాకేంద్రాలలో ముందస్తుగా యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. యూరియా బుకింగ్ కోసం పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.యూరియా బుకింగ్ పూర్తి అయ్యాక ఐడీతో కూడిన రసీదు అందజేస్తారని ఆయన తెలిపారు.పోడు పట్టాలుకలిగిన రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ప్రభుత్వంనిర్ణయించిన రూ.10 సేవా రుసుము చెల్లించి బుకింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు.మొబైల్ నంబర్ మార్పు,కౌలురైతుల నమోదు కోసం సంబంధిత రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.డిజిటల్ సంతకం పూర్తికాని భూముల పట్టాదారులు కూడా ఆధార్ ఆధారంగాయూరియాబుకింగ్ చేసుకునే అవకాశంకల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్**




**మంథని జూలై 10 (మీడియా టుడే):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థల బలోపేతంపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం మంథనిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి పట్ల పాలకులకు కనీసం బాధ్యత కూడా కనిపించడం లేదని ఆరోపించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం బ్రష్టు పట్టిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేలకు కుదించాలనే ఆలోచన మానుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ , పాఠ్యపుస్తకాలు అందించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మున్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించి వారితోనే నిర్వహించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఈవో, డీఈవో , లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారం అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. విద్యా హక్కు చట్టం అమలు చేయాలని ,పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేసి జీవో నెంబర్ 7,8,9 లను రద్దు చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లోని పుస్తకాలు,యూనిఫామ్ ,నోట్ బుక్స్ విక్రయ కేంద్రాలను వెంటనే మూసివేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గురుకులాలకు, హాస్టల్లకు పక్కా భవనాలను నిర్మించాలన్నారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, నాయకులు తిరుపతి, రాకేష్,అవినాష్, సాయి, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి

**ప్రజల అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి**

**గ్రామానికి సర్పంచ్ కెప్టెన్‌లా నాయకత్వం వహించాలి-**

**సర్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.**




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 10):**

నీటి సంరక్షణతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయిలో సర్పంచ్లు అత్యంత కీలకకం, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామ పంచాయతీలే ప్రధాన కేంద్రాలుగా మారాలని, ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా స్వంత ఆర్థిక వనరులను పెంపొందించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రజల అవసరాలు, గ్రామ భవిష్యత్ అవసరాలు, స్థానిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి వచ్చే మూడు సంవత్సరాలకు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లిలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ--2026) రూపకల్పనపై గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి లక్ష్యాలను గ్రామస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలంటే గ్రామ పంచాయతీలు బలోపేతం కావడం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ తన పరిధిలోని సమస్యలను గుర్తించి, ప్రజల అభిప్రాయాలను సేకరించి, గ్రామసభల్లో చర్చించి శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయాలని సూచించారు. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడమే గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని వివరించారు.సర్పంచులు గ్రామ ప్రజలకు నాయకత్వం వహించే వ్యక్తులని, భారత క్రికెట్ జట్టు కెప్టెన్ తన జట్టును విజయపథంలో నడిపించినట్లే సర్పంచులు కూడా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ క్రికెట్ భాషలో వర్ణిస్తూ జిల్లాలో అనేక మంది సర్పంచులు మంచి బ్యాట్ మెన్స్, మంచి బౌలర్లు గా ఉన్నారని, క్రికెట్‌లో బౌన్సర్ బంతులను ధైర్యంగా ఎదుర్కొన్నట్లే పరిపాలనలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సమర్థంగా ఎదుర్కొని గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని, తమ పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా గ్రామ ప్రజలు గుర్తుంచుకునే విధంగా శాశ్వత ఆస్తులను సృష్టించాలని కోరారు. తాగునీటి వసతి, పారిశుధ్యం, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, చెరువుల సంరక్షణ, వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పన్నుల వసూళ్లను మెరుగుపరచడం, గ్రామ పంచాయతీ ఆస్తులను సక్రమంగా వినియోగించడం, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు స్థానిక ఆదాయ వనరులను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఆర్థికంగా బలోపేతమైన గ్రామ పంచాయతీలే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలవన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే ప్రతి పని ప్రభుత్వ నిబంధనలు, చట్టాలు, ఆర్థిక నియమాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పారదర్శకంగా పనులు నిర్వహించాలని, ప్రజాధనాన్ని అత్యంత బాధ్యతతో వినియోగించాలని కలెక్టర్ సూచించారు.సర్పంచులు గ్రామ ప్రజలకు అత్యంత చేరువలో ఉండే ప్రజాప్రతినిధులని, గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎలాంటి సమస్య వచ్చినా ఎప్పుడైనా తనను నేరుగా కలిసి వివరించవచ్చని చెప్పారు. సర్పంచులంటే తనకు ప్రత్యేక గౌరవమని, జిల్లా అభివృద్ధిలో వారందరూ భాగస్వాములు కావాలని, భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, సవరణలు ఈ నెల 24వ తేదీలోగా పూర్తయ్యేలా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటును రక్షించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు.వాతావరణ పరిస్థితులపై కూడా కలెక్టర్ సర్పంచులకు కీలక సూచనలు చేశారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో రానున్న మూడు నెలలపాటు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగించాలని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించే పరిస్థితి నెలకొన్నందున రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.శిక్షణా కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వివరించిన అంశాలను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా అవగాహన చేసుకుని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోరారు. అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో గ్రామసభలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామ పాలనకు సర్పంచులే కేంద్రబిందువని పేర్కొన్నారు. రాజ్యాంగం గ్రామ పంచాయతీలకు కల్పించిన అధికారాలను ప్రజా సంక్షేమానికి వినియోగించి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. తాగునీరు, పారిశుద్ధ్యం, గ్రామీణ రహదారులు, వీధి దీపాలు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పన, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సర్పంచులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం గ్రామ సర్పంచ్‌లకు ప్రత్యేక అధికారాలు కల్పించిందని, గ్రామ ప్రథమ పౌరుడిగా, గ్రామసభ అధ్యక్షుడిగా గ్రామాభివృద్ధికి సర్పంచ్ నాయకత్వం వహించాలని అన్నారు. గ్రామానికి ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వచ్చినా, గ్రామానికి అధికారిక అధ్యక్షుడు సర్పంచేనని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రతి సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు.మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని, "గ్రామం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది.. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 27 శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచ్‌పైనే ఉందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సర్పంచులకు అన్ని విధాల సహకారం అందించాలని, ప్రతి సర్పంచ్, గ్రామ కార్యదర్శి జవాబుదారీతనంతో, పారదర్శకంగా పనిచేస్తూ గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం వివిధ శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, వ్యవసాయాభివృద్ధి, ఉద్యాన పంటల సాగు, తాగునీటి నిర్వహణ, సాగునీటి వినియోగం, గ్రామ పంచాయతీల ఆర్థిక వనరుల పెంపు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సవివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం, మిషన్ భగీరథ ఈఈ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని 461 మంది గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంగపేట, మల్లూరు, కాటాపురం ప్రాంతాల్లో

# విద్యుత్ అంతరాయాల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి

**ఏటూరునాగారం డివిజన్‌లో ఫీడర్ల పనితీరును సమీక్షించిన టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**సమస్యాత్మక ఫీడర్లపై 14 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం**

**ములుగు జిల్లా జులై10(మీడియా టుడే)**

టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ,ఐఏఎస్ శుక్రవారం ములుగు సర్కిల్‌లోని ఏటూరునాగారం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఫీడర్ల పనితీరు, ట్రిప్పింగ్స్ పరిస్థితి, అటవీ ప్రాంతాల్లో లైన్ల భద్రత తదితర అంశాలపై ఆయన సమగ్రంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా 33 కేవీ, 11 కేవీ ఫీడర్లలో తరచూ సంభవిస్తున్న అంతరాయాలు, ట్రిప్పింగ్స్‌కు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయరహిత విద్యుత్ సరఫరా అందించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో భాగంగా సీఎండీ ముందుగా 132/33 కేవీ కమలాపురం సబ్‌స్టేషన్‌ను సందర్శించి, అక్కడి నుంచి విద్యుత్ సరఫరా అయ్యే 33 కేవీ మంగపేట, మల్లూరు ఫీడర్లలో తరచూ చోటుచేసుకుంటున్న ట్రిప్పింగ్స్‌కు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక ఫీడర్లపై ప్రత్యేక దృష్టి సారించి, అంతరాయాల మూలకారణాలను గుర్తించి నివారణ చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.అలాగే 132/33 కేవీ కమలాపురం నుంచి 33/11 కెవి మల్లూరు వరకు కొత్తగా వేసిన ఇంటర్ లింకింగ్ లైన్ ను పరిశీలించిన సీఎండీ వినియోగంలోకి తీసుకు రావాలని చెప్పారు . అనంతరం 33/11 కెవి మంగపేట సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ అక్కడి లాగ్‌బుక్‌ను పరిశీలించి 11 కేవీ ఫీడర్లలో తరచూ సంభవిస్తున్న అంతరాయాలపై ఫీల్డ్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పునరావృతమవుతున్న అంతరాయాలకు కారణమవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి 14 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆ ప్రణాళికలో పేర్కొన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని డీఈని ఆదేశించారు.అనంతరం 33/11 కెవి మల్లూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన సీఎండీ అక్కడ కొనసాగుతున్న రియల్ టైం ఫీడర్ మానిటర్ పనుల పురోగతిని సమీక్షించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని నిర్మాణ విభాగం డీఈకి సూచించారు.33 కేవీ కాటాపురం ఫీడర్‌ను పరిశీలించిన సీఎండీ , 33/11 కెవి కాటాపురం సబ్‌స్టేషన్‌ను కూడా సందర్శించారు. కాటాపురం సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ, 11 కేవీ లైన్లలో తరచూ చోటుచేసుకుంటున్న ట్రిప్పింగ్స్‌ను తగ్గించేందుకు అవసరమైన ప్రాంతాల్లో కవర్డ్ కండక్టర్లు ఏర్పాటు చేసే పనులను చేపట్టాలని ఏడీఈ తాడ్వాయికు ఆదేశించారు. ముఖ్యంగా అటవీ, చెట్లతో నిండిన ప్రాంతాల్లో లైన్ అంతరాయాలను తగ్గించేందుకు ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నాణ్యమైన , మెరుగైన విద్యుత్ సరఫరాలో అందించడం టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు సమస్యాత్మక ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, వినియోగదారులకు అంతరాయరహిత విద్యుత్ అందించే దిశగా వేగంగా చర్యలు చేపట్టాలని సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు . .సీఎండీ వెంట ఎస్ఈ ఆపరేషన్ ములుగు బిక్షపతి, డీఈ టెక్నికల్ భాస్కర్, డీఈ ఆపరేషన్ ఏటూరునాగారం జె. పురుషోత్తం, ఏడీఈ ఆపరేషన్ ఏటూరునాగారం బి. ఉమారావు, ఏఈ ఆపరేషన్ కమలాపురం, ఏఈ ఆపరేషన్ ఏటూరునాగారం, ఏడీఈ తాడ్వాయి, ఏఈ కమర్షియల్ ములుగు రాజేష్, మహేందర్ రెడ్డితో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు



## భైంసాలో విషాదం రెండో అంతస్తు నుంచి పడి రెండేళ్ల చిన్నారి మృతి

- ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిందపడిన కీర్తి సింగ్

- తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.





భైంసా జూలై 10: మీడియా టుడే జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌లో శుక్రవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భవనం రెండో అంతస్తు బాల్కనీ నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన రెండేళ్ల చిన్నారి మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, స్థానికులు సైతం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మాధవ్ సింగ్ ప్రియాంక దంపతులు ఉపాధి నిమిత్తం భైంసా పట్టణంలోని రాహుల్ నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి కీర్తి సింగ్ సంవత్సరాలు కుమార్తె ఉంది. శుక్రవారం ఇంటి రెండో అంతస్తులో బాల్కనీ వద్ద చిన్నారి ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడింది.సుమారు రెండో అంతస్తు ఎత్తు నుంచి కిందపడటంతో చిన్నారి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే చిన్నారిని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం.ఈ ఘటనతో మాధవ్ సింగ్, ప్రియాంక దంపతులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. కూతురి మృతిని తట్టుకోలేక వారు బోరున విలపించగా, అక్కడున్న వారందరూ కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారి మరణంతో రాహుల్ నగర్‌లో విషాద వాతావరణం నెలకొంది.ఘటనపై సమాచారం అందుకున్న భైంసా పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదం ఎలా జరిగింది, బాల్కనీ భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయనే అంశాలపై కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.చిన్నారుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి ఈ ఘటన చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది. ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు బాల్కనీలు, మెట్లు, కిటికీల వద్ద చిన్నారులను ఒంటరిగా వదిలేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఇలాంటి విషాదాలకు దారితీసే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## టీవివీపీ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా టీవివీపీ ఆసుపత్రుల ఎదుట నిరసన

ప్రభుత్వం స్పందించకుంటే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతాం

తెలంగాణ వైద్య ఉద్యోగుల ఐక్యవేదిక




గజ్వేల్ జులై 10(మీడియా టు డే )

డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ డి ఎస్ హెచ్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ టీవివీపీ లో గత 40 రోజుల కింద రిటైర్మెంట్ అయిన టీవీ విపి కమిషనర్ స్థానంలో ఎవరిని భర్తీ చేయని కారణం చేత పరిపాలనలో శూన్యత ఏర్పడి చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయి.ఈ పదవి బాధ్యతను ప్రిన్సిపల్ సెక్రటరీ కి ఇవ్వడం వలన వారు సమయాన్ని కేటాయించకపోవడం చేత అందులో పనిచేస్తున్న ఉద్యోగుల పరిపాలనా సర్వీస్ సంబంధిత సమస్యలు పెండింగ్లో ఉన్నాయి.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ ముందు వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లు వైద్య విధాన పరిషత్ కు పూర్తిస్థాయి రెగ్యులర్ కమిషనర్ ను వెంటనే నియమించాలి.పెండింగ్‌లో ఉన్న రీడిప్లాయ్‌మెంట్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలి.సాధారణ బదిలీల వల్ల ఏర్పడిన అన్ని పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించాలి. వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులతో సహా అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.అన్ని అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ ప్రక్రియను పూర్తి చేయాలి.వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి.కొత్తగా ఏర్పాటు చేసిన అన్ని డి ఎస్ హెచ్ టీవివీపీ ఆసుపత్రులకు తగిన కేడర్ బలాన్ని మంజూరు చేయాలి.పెండింగ్‌లో ఉన్న అన్ని అధికారిక చర్యలను పూర్తి చేసి సర్వీస్ రిజిస్టర్లను సంబంధిత ఆసుపత్రులకు వెంటనే పంపించాలి.కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కొనసాగింపు ఉత్తర్వులను ముందుగానే జారీ చేసి వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలి.ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంటిఎస్ ఉద్యోగుల పోస్టులను బదిలీల సమయంలో ఖాళీలుగా చూపకూడదు.ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవివీపీ డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ముందు ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో తమ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు.ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించడం ద్వారా వారి మనోధైర్యం పెరగడంతో పాటు పరిపాలనా సామర్థ్యం మెరుగుపడి, ప్రభుత్వ వైద్య సేవల నాణ్యత మరింత పెరుగుతుందని ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డా.సుశీల రత్నం సీ ఎస్ ఎస్ మదర్ చైల్డ్ హాస్పిటల్, సూపరింటెండెంట్ డా.ప్రణీత సీఎస్ ఎస్ ఆర్ఎంఓ జిల్లా ఆసుపత్రి డాక్టర్ శ్రీదర్ ఆర్ఎంఓ డా. సుమన్ సీఎస్ ఎస్ డాక్టర్ కళ్యాణ్ కుమార్ డివై సిఎస్ డాక్టర్ సమీక్ష సీఏఎస్‌పి.నర్సింహులు తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెప్జిబా సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విమల సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ శివ పార్వతి నర్సింగ్ సూపరింటెండెంట్ ఉమా మహేశ్వరి,జగదాంబ, ఉజ్మా కటూన్, రోజ్‌లైన్, సీనియర్ నర్సింగ్ అధికారులు లక్ష్మి హెల్త్ ఇన్‌స్పెక్టర్ మోహన్ ఫార్మసీ ఆఫీసర్ శశిప్రియ ఫార్మసీ అధికారి రమాదేవి ఫార్మసీ అధికారి డి హెచ్ రాణి, రేఖ, మంజూష నర్సింగ్ అధికారులు వివిధ సిబ్బందులు శ్రీనివాస్ ఎలక్ట్రీషియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

ఆకిటి ఆగం రెడ్డి - బీరప్పగడ్డలో ఎస్ఐఆర్ ఫారాల భర్తీపై అవగాహన కార్యక్రమం

- ప్రజలకు సహాయంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపు




**ఉప్పల్, జూలై 10 (మీడియా టుడే ప్రతినిధి):** ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బీరప్పగడ్డ డివిజన్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం బస్తీలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆకిటి ఆగం రెడ్డి మాట్లాడుతూ, ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ఎస్ఐఆర్ ఫారాలను సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు. ఫారాల భర్తీపై ప్రజలకు సహాయపడేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ప్రక్రియ పూర్తయ్యే వరకు సేవలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్ ముదిరాజ్, తూర్పాటి జంగయ్య, ఫహీమ్, దుర్గతో పాటు మైనారిటీసోదరులు, బస్తీవాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘా భవన నిర్మాణానికి మైనంపల్లి శంకుస్థాపన



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 10**

మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సుమారు ఒక్క ఎకరా స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు తనవంతు కృషి చేస్తానని. ఆయన తెలిపారు. ప్రభుత్వం తరపునుండి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు రెండు దఫాలుగా నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. బ్రాహ్మణ సంఘం సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శాలక రాజేశ్వర శర్మ, నాయకులు వైద్య శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవనం నిర్మాణానికి మైనంపల్లి సహకరించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ భవనం సేవా కార్యక్రమాలు చేయడం కోసం నిర్వహిస్తామని తెలిపారు శాలక రాజేశ్వర శర్మ, నాయకులు వైద్య శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవనం నిర్మాణానికి మైనంపల్లి సహకరించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ భవనం సేవా కార్యక్రమాలు చేయడం కోసం నిర్వహిస్తామని నిత్యం అన్నదాన కార్యక్రమం తో పాటు వేసవి కాలంలో తాగునీటి వస్తువులు కల్పించడంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని నిరుపేదలకు ఉచితంగా పెండ్లీలు చేసుకునే అవకాశం కల్పిస్తామని వారు అన్నారు అనంతరం. మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ బ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలను కేటాయిస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు. కాశీనాథ్ రావు శర్మ.హరిప్రసాద్ శర్మ. దేశ పేట లింగమూర్తి.వైద్య ప్రభాకర్ శర్మ. డిజె శ్రీనివాస్ శర్మ.కృష్ణ మూర్తి, శ్రీనివాస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర శర్మ, డివిజన్ దేశాయ్ పేట్ లింగమూర్తి, డివిజన్ ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ, టి జె శ్రీనివాస్ కామేశ్వర రావు, పల్లమ్మ రాజు కళ్యాణ్. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్.కౌన్సిలర్లు రాజవ్వ.నర్సింలు. లలిత. గంట సంపత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్. నాయకులు మేడి మధుసూదన్ రావు బొజ్జ పవన్ ఉప్పల రాజేష్. దయాసాగర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ క్రీడాకారుల సత్తా

రాష్ట్ర స్థాయిలో 11 పతకాల పంట

తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జోగుళాంబ గద్వాల్ పోలీస్ విభాగం ఘన ప్రదర్శన

విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు,




**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జి నాగరాజు (జూలై 10)**

తెలంగాణ రాష్ట్ర ఐదవ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో నిర్వహించిన క్లస్టర్--'బీ' క్రీడా పోటీల్లో జోన్--7 (జోగుళాంబ జోన్) తరపున పాల్గొన్న జిల్లా క్రీడాకారులు 2 స్వర్ణ, 2 రజత, 7 కాంస్య పతకాలు కైవసం చేసుకుని విశేష ప్రతిభను ప్రదర్శించారని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.పోలీస్ కానిస్టేబుల్ బి.రామాంజనేయులు తైక్వాండోలో స్వర్ణం, పెన్కాక్ సిలాట్‌లో రజతం, రేగు టీమ్ ఈవెంట్, కరాటే టీమ్ కుమిత్తే విభాగాల్లో కాంస్య పతకాలు సాధించగా,పోలీస్ కానిస్టేబుల్ యు.రవి తైక్వాండోలో స్వర్ణం, కరాటేలో రజతం, పెన్కాక్ సిలాట్, ఉషూ, సింగిల్ ఆర్టిస్టిక్, కరాటే టీమ్ కుమిత్తే, పెన్కాక్ సిలాట్ టీమ్ రేగు విభాగాల్లో ఐదు కాంస్య పతకాలు సాధించి ఆకట్టుకున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, కఠినమైన విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన పోలీస్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొంటూ, విజేతలు జాతీయ స్థాయిలోనూ ఇదే ప్రతిభను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా పోలీస్ క్రీడాకారుల ఈ విజయం పోలీస్ శాఖలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు.

# ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు

అధికారం చేపట్టే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రి లేరు

ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 10 :**

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసిందని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు . అనీల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టనట్టు వ్యావహరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. అలాగే ఈ బంద్ కు సహరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు , ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, మరియు నాయకులు చరణ్,కార్తీక్,మహేష్,రాజు ,అనిల్,ఈశ్వర్, జానీ తదితరులు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

ఆపరేషన్ ముస్కాన్--XIIలో పది రోజుల్లో 34 మంది చిన్నారుల రక్షణ

జిల్లా వ్యాప్తంగా 22 కేసుల నమోదు - ఆర్థిక ఇబ్బందులు ఉన్న చిన్నారులకు ప్రభుత్వ హాస్టళ్లలో ప్రవేశం కల్పిచేలా చర్యలు తీసుకుంటాం

పిల్లల చేతుల్లో పనిముట్లు కాదు... పుస్తకాలే ఉండాలి




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 10**

రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--శ×× కార్యక్రమం మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతోందని, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి శాఖ సమిష్టిగా కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన వివిధ శాఖల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, వ్యాపార సముదాయాలు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) ముందు హాజరుపరిచి, అనంతరం తల్లిదండ్రులకు లేదా అవసరమైతే సంరక్షణ గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లల బాల్యం విద్యకే అంకితం కావాలని, వారి భవిష్యత్తు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని పిల్లలను ప్రభుత్వ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) చేర్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, ప్రతి బాలుడి బాల్యం పాఠశాలకే అంకితం కావాలని పిలుపునిచ్చారు. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, జిల్లా ప్రజల సహకారంతోనే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఆపరేషన్ ముస్కాన్--శ×× ప్రారంభమైనప్పటి నుంచి పది రోజుల వ్యవధిలో జిల్లాలో 34 మంది చిన్నారులను రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) ముందు హాజరుపరిచిన అనంతరం వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించినట్లు తెలిపారు.అలాగే జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు చేసినట్లు పేర్కొంటూ, బాల కార్మికులను పనిలో ఉంచుకునే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రత్యేక కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ప్రతిరోజూ మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్, విద్యాశాఖ, కార్మికశాఖ అధికారులు, ఎన్జీఓ ప్రతినిధులు, అలాగే రెండు డివిజన్లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాలు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాల స్థలం మంజూర అయింది

**ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**

**ఇంకో 5 ఎకరాల స్థలం కోసం పోరాడుతాం**

**గత సంవత్సర కాలం గా ఎం.ఎల్ ఎ.. స్థలం రాకుండా అడ్డుకున్నారు**

**ఎంపీ అరవింద్ కృషి వల్లే కేంద్రీయ విద్యాలయ స్థల మంజూరు**

**ఎంపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి.**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 10**



జగిత్యాల పట్టణం లోని స్థానిక కమల నిలయం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 9వ తేదీన జిల్లా కలెక్టర్ జీవో నెంబర్158 ప్రకారం కేంద్రీయ విద్యాలయం కు 5 ఎకరాల స్థలం కేటాయిస్తు ఉత్తర్వులు జారీ చేశారుస్థానిక ఎమ్మెల్యేఎం ఎల్ ఎ సంజయ్ కుమార్ చలగల్ లో స్థలం రాకూడదు అని సంవత్సరా కాలం గా అనేక విధాలుగా ఎంపీ అరవింద్ ధర్మ దీక్ష కు కూర్చుంట అంటే పోలీస్ లను అడ్డపెట్టుకొని మా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మహిళలని కూడా చూడకుండా నాపై మహిళా పోలీసులచే దాడి చేయించారు...5 ఎకరా స్థలం కేంద్రీయ విద్యాలయానిబంధనల మేరకు సరిపోదు.. అందుకోసం ఇంకా 5 ఎకరా స్తలం కావాలని మేము పోరాడుతాం..స్థలం రావడం లో పూర్తి సహకారం అందించిన ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు..రాజకీయ ఒత్తిడి ఉన్న కూడా ఎలాంటి ఒత్తిడి కి తల్లిగకుండా స్థల మంజూరు చేసిన కలెక్టర్ గారికి కృతజ్ఞతలు.. కేంద్రీయ విద్యాలయం కు ఈనెల 12వ తేదీన భూమి పూజ కార్యక్రమం ఎంపీ అరవింద్ చేతుల మీదుగా జరుగుతుంది...కావున నియోజకవర్గ ప్రజలే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ హాజరు కావాలి..బిజెపి కార్యకర్తల పోరాటం వల్లనే కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాల స్థలం మంజూరు అయింది... అని ఆమె అన్నారు

# ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీఆర్ఎస్ నాయకుల లక్ష్యం



**సూర్యాపేట మీడియా టుడే, ప్రతినిధి:**

కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థిక విధ్వం సంకాళేశ్వరం కాదు... అది 'కులేశ్వరం' బిల్లా-రంగా తరహాలో బావ--బామ్మర్దుల రాజకీయ డ్రామాలురేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలుఈరోజు సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, సుమారు రూ.8.20 లక్షల కోట్ల మేర ఆర్థిక విధ్వంసం సృష్టించారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీఆర్ఎస్ నాయకుల లక్ష్యంగా మారిందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాలన సాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు జీతాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు చెల్లించడమే కాకుండా పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తోందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ నేతలు ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రూ.1.27 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీరు వచ్చేదని తెలిసినా, అంచనాలు పెంచి భారీ కమీషన్ల కోసం మేడిగడ్డ వద్ద నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు "కాళేశ్వరం" నుంచి లి"కులేశ్వరం"లిగా మారిపోయిందని, 50 టీఎంసీల నీటిని కూడా ఎత్తిపోసే సామర్థ్యం లేకపోయినా వేల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజలపై మోపారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను పూర్తిస్థాయిలో నింపితే పరిసర గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.హరీష్ రావు, కేటీఆర్‌లపై విమర్శలు గుప్పిస్తూ, వారిద్దరూ "బిల్లా-రంగా" తరహాలో పోటీ పడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. మూడు వారాల్లో కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేస్తానని చెప్పే హరీష్ రావు, గత తొమ్మిదేళ్లలో ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం వేల ఎకరాల ఫామ్ హౌస్‌లు ఎలా సంపాదించిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో 3,000 ఇందిరమ్మ ఇళ్లను రూ.5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. సూర్యాపేటకు కాళేశ్వరం ద్వారా నీళ్లు వచ్చాయని జగదీశ్ రెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, వాస్తవానికి జలయజ్ఞం, కింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఈ ప్రాంతానికి సాగునీరు అందిందని స్పష్టం చేశారు. త్వరలోనే కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను సరిచేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని, బీఆర్ఎస్ చేసిన ఆర్థిక నష్టాన్ని అధిగమిస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పటేల్ రమేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఫ్రెషర్స్ డే వేడుకలు

**రాయికల్-మీడియా టుడే-జూలై 10:**




రాయికల్ మండలం అల్లిపూర్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో 120 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. వీరికి శుక్రవారం పాత విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీల్లో భాగంగా వనపర్తి సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## సునిత రెడ్డి, ఐపీఎస్.,



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 10**

పోలీసు కార్యాలయాల పనితీరే ప్రజల విశ్వాసానికి పునాది ఎస్పీ రికార్డులు, కేసుల నిర్వహణ, కార్యాలయ పరిపాలనపై క్షుణ్ణ పరిశీలన పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సీఐకి పలు కీలక సూచనలు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని సూచనపోలీసు కార్యాలయాల పనితీరే ప్రజల విశ్వాసానికి పునాది. రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, నాణ్యత ఉంటేనే పోలీసు శాఖపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుంది. ప్రతి కేసును వేగవంతంగా, చట్టబద్ధంగా పూర్తి చేస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి సర్కిల్ కార్యాలయాన్ని " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఎస్పీ గారికి వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి సీఐ, సుగంధ రత్నం పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, విలేజ్ రోస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను ఖ×, పీట్, గ్రేవ్ కేసుల పైలను క్షుణ్ణంగా పరిశీలించారు. వనపర్తి సర్కిల్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి,లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి సీఐ, సుగంధ రత్నం ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. సర్కిల్ కార్యాలయాల పనితీరు జిల్లా పోలీసు వ్యవస్థ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రతి రికార్డును నిబంధనలకు అనుగుణంగా నవీకరిస్తూ, కేసుల దర్యాప్తును నాణ్యతతో, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సాక్ష్యాధారాలను పటిష్టంగా సేకరిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, కార్యాలయ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, డిజిటల్ నమోదులు, సిబ్బంది క్రమశిక్షణ వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ "త్వరిత సేవలు పారదర్శక పోలీసింగ్ ప్రజల విశ్వాసమే మన విజయానికి కొలమానం అనే లక్ష్యంతో ప్రతి అధికారి విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, డిసిఆర్బి ఎస్సై, శివకుమార్, వనపర్తి సర్కిల్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికతో కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 10**

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్ లు స్థానిక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం జిల్లాలోని నర్సాపూర్ మరియు తూప్రాన్ డివిజన్‌లలోని 248 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులందరితో నర్సాపూర్‌లోని దీ=×లో గ్రామ పంచాయతీ అభివృద్ధి సమగ్ర ప్రణాళికిక, ఎదీ+=ూవీజీ×, జల సిరి, ఞూ=, ాఔవీ నియమాలు, 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై ఒక రోజు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమానికి జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డిఎల్పిఓ తూప్రాన్ డి ఎల్ పి ఓ నర్సాపూర్ తూప్రాన్ నరసాపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపీలు అందరు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో సర్పంచ్ లు, వార్డు సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అందుబాటులో ఉన్న వనరులతో పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు లభించే 15వ, 16వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, వి బి జి రామ్ జీ పథకం తదితర వనరులను సమర్థవం తంగా వినియోగించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జంతు పునరుత్పత్తి నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువైద్య శాఖ ద్వారా శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, గ్రామ పంచాయతీలు కుక్కలను పట్టుకోవడం, సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. మురుగునీటి వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ హాళ్లు, త్రాగునీటి సరఫరా, సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక నిధులు అందు బాటులో ఉన్నాయని, ఆయా పథకాల మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ, విబి జి రామ్ జీ పథకాల క్రింద చేపట్టిన పనులకు చెల్లింపులు నిర్ణీత గడువులో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, సకాలంలో సమర్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించాలని, నిధుల దుర్వినియోగం, మళ్లింపు జరిగినట్లయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, బాధ్యులపై




చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనాలు, ఇతర ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి, పరిపాలనా అనుమతులు జిల్లా యంత్రాంగం నుంచి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూరగాయల సాగు కోసం పందిళ్ల ఏర్పాటు, బీటీ రహదారులు, మ్యాజిక్ డ్రైన్లు, సౌర విద్యుత్ ఆధారిత వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లు చొరవ తీసుకుని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామంలో శాతవాహన యూనివర్సిటీ

## ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాలకు భూమి పూజ చేసిన: మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూలై 10**

ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణానలకు భూమి పూజ చేసిన మంత్రులు, పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకట్ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కార్పొరేషన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సిపి రష్మీ పెరుమాళ్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మ , ఇతర ముఖ్య నేతలు,అధికారులు అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం ప్రారంభం అయ్యేలోపు భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసుకోవడం జరిగింది ఏడాది లోపు భవనాలు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లూ చెప్తున్నారు.15 కోట్ల తో విద్యార్థులకు హాస్టల్ భవనాలకు యూనివర్సిటీ పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. త్వరలోనే శంకుస్థాపన చేసుకోవడం జరిగిందిమొదటి సంవత్సరం లో హాస్టల్ వసతి కల్పించాం. రెండవ సంవత్సరం లో మరింత విద్యార్థులు చేరాలి ఈ ప్రాంతాలలో ఇంజనీరింగ్ విద్య ద్వారా బలోపేతం చేస్తాం. ఇక్కడ ప్రియాంక గాంధీ మెడికల్ కాలేజీ హామీ ఇచ్చారు చుట్టు 40 కిలోమీటర్ల దూరంలో జిల్లా కేంద్రాలు ఉన్నాయి .దామోదర రాజనర్సింహ పీజీ మెడికల్ కాలేజీ ఇవ్వడం జరిగింది. అర్బన్ ఫారెస్ట్ పార్క్, భైరవ స్వామి గుడి ,మహా సముద్రం గండి ఉంది కాలేజీ విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, సైకిళ్లు అందించడం జరిగింది.ఇతర ఇంజనీరింగ్ కాలేజీలతో సమానంగా శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఇస్తున్నాం. అన్నారు

# రాష్ట్రస్థాయిలో రాణించిన పోలీసు క్రీడాకారులకు ఘనంగా సన్మానించిన ఎస్పీ

## సునిత రెడ్డి, ఐపీఎస్




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 10**

రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడల్లో సత్తా చాటిన వనపర్తి పోలీసులు 5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో 12 పతకాలతో విశిష్ట ప్రతిభ రాష్ట్రస్థాయిలో రాణించిన పోలీసు క్రీడాకారులకు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీజాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని విజేతలకు ఎస్పీ ఆకాంక్షరాష్ట్ర స్థాయిలో జరిగిన ప్రతిష్ఠాత్మక క్రీడల్లో వనపర్తి జిల్లా నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 12 పతకాలు సాధించడం జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమనివనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో జూలై 7 నుండి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో విశిష్ట ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన వనపర్తి జిల్లా పోలీసు క్రీడాకారులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ విజయాలు జిల్లా పోలీసుశాఖకు మంచి గుర్తింపును తీసుకురావడంతో పాటు ఇతర సిబ్బందికి సైతం స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి 18 మంది పోలీసు క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.పతక విజేతలుఏఆర్ కానిస్టేబుల్ ఈశ్వర్ పిసి-2253) కరాటే విభాగంలో 1 రజత, 3 కాంస్య పతకాలు సాధించారు.ఏఆర్ కానిస్టేబుల్ తిరుపతి పిసి-2091) కరాటే విభాగంలో 1 రజత, 1 కాంస్య పతకం సాధించారు.ఏఆర్ కానిస్టేబుల్ తిలకేశ్వర్ పిసి-380) బాడీ బిల్డింగ్ విభాగంలో రజత పతకం కైవసం చేసుకున్నారు.ఏఆర్ కానిస్టేబుల్ పవన్ కుమార్ పీసీ-2262) యోగా విభాగంలో రజత పతకం సాధించారు.ఏఆర్ కానిస్టేబుల్ రాజశేఖర్ పిసి-2181) యోగా విభాగంలో రజత పతకం అందుకున్నారు.ఏఆర్ కానిస్టేబుల్ యాదగిర పిసి-2062) టైక్వాండో విభాగంలో 2 కాంస్య పతకాలు సాధించారు.ఏఆర్ కానిస్టేబుల్ భీముడు ( పిసి-2072) కరాటే విభాగంలో కాంస్య పతకం సాధించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు విధుల్లో సమర్థతతో పాటు క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమైన విషయం. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, అంకితభావం కలిగిన పోలీసు బలగమే సమాజానికి మరింత సమర్థవంతమైన సేవలను అందించగలదు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి వనపర్తి జిల్లా పోలీసు శాఖకు గుర్తింపు తీసుకువచ్చిన ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక అభినందనలు. ఇదే విజయోత్సాహంతో జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ పోలీసు శాఖకు, వనపర్తి జిల్లాకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానఅని పేర్కొన్నారు. అనంతరం పతక విజేతలందరినీ సన్మానించి, అభినందిస్తూ జ్ఞాపికలు అందజేశారు. వారి క్రీడా జీవితంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పతక విజేత పోలీసు క్రీడాకారులు మరియు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన బస్సులు

మీడియా టుడే ఎర్రుపాలెం:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు విచ్చేయుచున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అభిమాన నేత సభను విజయవంతం చేయడానికి భారీ సంఖ్యలో బయలుదేరిన ప్రజానీకం. ఎర్రుపాలెం మండలం తెల్ల పాలెం గ్రామంలోని మేరీ చెన్నయ్య సర్పంచి ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి బస్సుల ద్వారా చింతకాని మండలం జగన్నాధపురం సభా ప్రాంగణానికి శుక్రవారం ఉత్సాహంగా బయలుదేరారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన బస్సులను ఏర్పాటు చేసి భారీ ఎత్తున ప్రజలను సమీకరించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయడం ద్వారా ఇంకా అభివృద్ధికి బాటలు వేసినవారం అవుతామన్నారు

# చిలుకూరులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం

చిలుకూరు: జులై 10(మీడియా టుడే)



బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల తీవ్ర ఖండన?కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారులపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను చిలుకూరు మండల కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో ఉనికి కోసం ఆయన ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం హాస్యాస్పదం. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా చిలుకూరులో మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.? రైతులపై మొసలి కన్నీరు: ప్రకృతి సహకరించక వర్షాలు పడకపోతే దాన్ని ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరం. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తూ, రైతు పక్షపాతినని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంది.? కక్షసాధింపు కాదు, చట్టపరమైన చర్యలే: గత ప్రభుత్వంలో లాగా ఇష్టారాజ్యంగా అక్రమాలు చేస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరు. పోలీసులు చట్టపరంగా తీసుకునే చర్యలను కక్షసాధింపు అనడం తప్పు చేసిన వారిని వెనకేసుకురావడమే.? గంజాయి బీఆర్ఎస్ పాపమే: కోదాడలో గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది గత పాలకులే. ఈరోజు ఆ మహమ్మారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది.?బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.?ఈ కార్యక్రమంలో మండల పార్టీ చిలుకూరు అధ్యక్షులు కీత వెంకన్న , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు చిలుకూరు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, భాస్కర విజయ్ , నల్లబొతు సత్యనారాయణ,కృష్ణ, చిన్ని, కత్తి వీరబాబు,రాజేష్ , రాకేష్, మరియు చిలుకూరు మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిట్లం సీహెచ్‌సీలో కంటి వైద్య శిబిరం

## - జిల్లా ఆరోగ్య సమన్వయకర్త డా. విజయ్ భాస్కర్ సందర్శన

మీడియా టుడే కామారెడ్డి జిల్లా
పిట్లం,జూలై10:



పిట్లం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జఎజ)లో గురువారం నిర్వహించిన కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా ఆరోగ్య సమన్వయకర్త డా. విజయ్ భాస్కర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్య విభాగానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.శిబిరంలో మొత్తం 67 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 13 మంది క్యాటరాక్ట్ (ముత్యబిందు) రోగులను చికిత్స కోసం బాన్సువాడ లయన్స్ ఐ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. అలాగే 28 మందికి కళ్లద్దాలు సూచించగా, ఇద్దరు రోగులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఈ కంటి వైద్య శిబిరాన్ని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ,కామారెడ్డి మరియు లయన్స్ ఐ హాస్పిటల్, బాన్సువాడ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యాధికారి డా. శుభాంగి, నేత్ర వైద్య అధికారి బి. హరికిషన్ రావు, నర్సింగ్ అధికారి రాధాబాయి, వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# లక్ష్మీదేవిపల్లిలో గుట్టలను మింగేస్తున్న అక్రమ మట్టి మాఫియా

### అర్ధరాత్రి జేసీబీలు, ట్రాక్టర్లతో యథేచ్ఛ తవ్వకాలు

### అధికారులు చూసీ చూడనట్టే




లక్ష్మీదేవిపల్లి : జులై 10 వినోద్ మీడియా టుడే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు రోజురోజుకూ పెచ్చు మీరుతున్నాయి. కొత్తగూడెం ఎదురుగడ్డ జుబ్లీ పురం కొండ వద్ద పగలు కాకుండా అర్ధరాత్రి వేళల్లో జేసీబీలు ట్రాక్టర్లతో గుట్టలను తవ్వి మట్టిని తరలిస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.అనుమతులు లేకుండానే గుట్టలను తవ్వి ట్రాక్టర్లలో మట్టిని తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లడమే కాకుండా, పర్యావరణ సమతుల్యతకు కూడా తీవ్ర ముప్పు ఏర్పడుతోంది. భారీ యంత్రాలతో రాత్రివేళ తవ్వకాలు జరగడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, కొంతమంది అక్రమార్కులు రాజకీయ పలుకుబడి అండతో ఈ తవ్వకాలను నిర్భయంగా కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.పర్యావరణ పరిరక్షణ చట్టాలను బేఖాతరు చేస్తూ జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు వెంటనే సంయుక్తంగా దాడులు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే విలువైన గుట్టలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం- వలిగొండ వామపక్ష విద్యార్థి సంఘాలు

మీడియా టుడే వలిగొండ జూలై :11

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనది. ఈ సందర్భంగా బంద్ లో పాల్గొని మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫార్మ్‌లను అందించాలని, సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పడకలు, బెడ్‌షీట్లు, దుస్తులు తదితర అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలోని 27 వేల పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి (ఎంఈఓ) పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యాలు కల్పించి, అన్ని విద్యాసంస్థల వద్ద ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులు నిలిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ నరేందర్ పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయి సల్మాన్ చంద్ర రోహన్ శివ సాయి కార్తీక్ ప్రణీత్ ఏసోఫ్, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్యగిరి, కనక బోయిన నందు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కన్నెబోయిన శివ సాయి, కనక బోయిన జస్వంత్, కూర అక్షయ్, ఆవుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.





# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



సూర్యాపేట మీడియా టుడే, ప్రతినిధి:

రాష్ట్ర విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వర్మ, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేయాలనే ప్రభుత్వ యత్నాలను వెంటనే విరమించుకోవాలని. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి ని నియమించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, నాణ్యమైన పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలని, మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, వీజూా, ఐజూా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి జి.ఓ. నెం. 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు.ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆధునిక భవనాలు, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ బడి బస్సులు నడపాలని, ఉచిత బస్ పాసులు అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక, అంతర్గత ఫిర్యాదుల (×జజ) కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బలవంతంగా నిర్వహిస్తున్న పుస్తకాలు, యూనిఫాంలు, నోట్‌బుక్‌ల విక్రయ కేంద్రాలను మూసివేయాలని, జాతీయ విద్యా విధానం (చీజూా--2020)ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను అడ్డుకుని, ప్రభుత్వ విద్యను పరిరక్షించే వరకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ నాయకులు కేశబోయిన వంశీ, పులుసు శ్రవణ్, బన్నీ, అరుణ్, పవన్, సాయి, నాగేష్ పులుసు శ్రవణ్, నారాయణ రెడ్డి, ఆకారపు సాయి, రాజు, ఖాజా, కన్ని, బహదూర్, నాని, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసన: సిఐటి యు

## కార్మిక ప్రజావ్యతిరేక విధానాల పై పోరు - మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

మీడియా టుడే ఎర్రుపాలెం:

ప్రజా వ్యతిరేక విధానాలకు తెలంగాణ రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ బరో ఆందోళనలో భాగంగా శుక్రవారం ఎర్రుపాలెం గాంధీ బొమ్మ సెంటర్ నందు నిరసన తెలిపి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ పాలనలో దేశ రాజ్యాంగం ,సమాఖ్య వ్యవస్థ ప్రజాస్వామ్య సంస్థలు, లౌకిక విలువల సామాజిక న్యాయం, రిజర్వేషన్లకు కార్మిక రైతు వ్యవసాయ కార్మికుల హక్కుల దాడికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ లాభాల కోసం ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దేశ వ్యవసాయాన్ని సంక్షోభంలో వేస్తున్నారని గ్రామీణ పేదల జీవనోపాధిని దెబ్బతీస్తున్న విధానాలను దేశ ప్రజల ఐక్యంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆగస్టు 10 జైల్ భరో ఉద్యమ నిరసనలు విజయవంతం చేయడానికి జులై 10 నుంచి ఆగస్టు 10 వరకు క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నెలకు రూ .26 వేలుకనీస వేతనం 8 గంటల పని దినం, ఓవర్ టైంకు రెట్టింపు వేతనం చెల్లించాలని, నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలి అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించి కార్మిక సంఘం హక్కులను పరిరక్షించాలి. అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు చట్టబద్ధమైన ఎం.ఎస్.పి అమలు చేయాలి రైతు పండించిన అన్ని పంటలకు ప్రభుత్వం కొనుగోలు గ్యారంటీ (హామీ) కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, ఎరువులు, విత్తనాలు సాగు నీటినని సకాలంలో అందించాలన్నారు. భారత వ్యవసాయాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్ టి ఏ)రద్దు చేయాలన్నారు. కొత్తవీబీ గ్రామ్జీ రద్దు వంటి నిబంధనలను వెంటనే రద్దుచేసి అసలు ఉపాధి హామీ చట్టాన్ని ఎంజీఎంఆర్జెఇఎస్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.భూమిలేని గ్రామీణ పేదలకు సాగు కొరకు ఇండ్ల స్థలం ,భూపంపిణీ చేయాలని, దళితులు మహిళ వ్యవసాయ కార్మికుల భూమి జీవన హక్కులను పరిరక్షించాలని తెలిపారు. విద్యుత్తు ప్రైవేటీకరణ స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాస్ జోగయ్య,కూడెల్లి నాగేశ్వరరావు, సామ్రాజ్యం, సి ఐ టి యు నాయకులు దూదిగం బసవయ్య, దేవరకొండ రామకృష్ణ ,నక్క పుల్లారావు,షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు



# 124 కోట్లతో సంగెం - ధర్మారెడ్డిపల్లి - గోకారం ధర్మారెడ్డి కాలువకు పునర్జీవం

## పనులను పరిశీలించిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి







మీడియా టుడే వలిగొండ జూలై : 10

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండలం సంగెం -- ధర్మారెడ్డిపల్లి -- గోకారం గ్రామాల పరిధిలో రూ.124 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, కాలువ వెడల్పు, లోతు, నీటి ప్రవాహానికి చేపట్టిన ఏర్పాట్లు, కాలువకు ఆనుకుని నిర్మిస్తున్న దారి తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ధర్మారెడ్డి కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. కాలువలో రాళ్లు, మట్టి, పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయి రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అంతేకాకుండా కాలువ పక్కన ఉన్న దారి కూడా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు, రైతులు నడిచి వెళ్లడానికే ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ.124 కోట్ల భారీ నిధులను మంజూరు చేసి ధర్మారెడ్డి కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కాలువలో ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి, నీరు ఎలాంటి ఆటంకం లేకుండా చివరి ఆయకట్టు వరకు చేరే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేపట్టామని పేర్కొన్నారు. కాలువతో పాటు పక్కనే ఉన్న రహదారిని కూడా అభివృద్ధి చేయడం వల్ల గతంలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నుంచి నేడు వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అభివృద్ధి పనులు రైతులతో పాటు స్థానిక ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా సంగెం బ్రిడ్జి మంజూరు కావడం ఈ ప్రాంత అభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తోందని అన్నారు. ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులు పూర్తికావడంతో సంగెం, ధర్మారెడ్డిపల్లి, గోకారం, వర్కట్‌పల్లి గ్రామాల రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కాలువ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయోత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 17వ తేదీన ధర్మారెడ్డి కాలువలో నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగును మరింత విస్తరించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అమలులో అలసత్వం చూపిన సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు

**ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలను త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓ లకు సహకరించాలి**

**నిజామాబాదు జులై 10 (మీడియా టుడే ప్రతినిధి):**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో పూరించి త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటర్లకు సూచించారు. వివరాలను డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున, నిర్ణీత గడువు వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఫారాలను నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి కమిషనర్ పవన్ కుమార్ శర్మ న్యూడిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా ఎస్.ఐ.ఆర్ అమలులో ఇప్పటివరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకుని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వాటి వివరాలను డిజిటలైజ్ చేయడంలో వెనుకంజలో ఉన్న సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పురోగతి చూపని నిజామాబాద్ అర్బన్ పరిధిలోని ముగ్గురు సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్.ఐ.ఆర్ అమలు తీరును తేలికగా తీసుకోరాదని, నిర్ణీత గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని వారిపై ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువు సమీపించిన దృష్ట్యా శని, ఆదివారాలు సెలవు దినాలలో కూడా పని చేయాలని తేల్చి చెప్పారు. వచ్చే సోమవారం నాటికి అర్బన్ లో 35 శాతం, రూరల్ నియోజకవర్గాల పరిధిలో 50 శాతం ప్రక్రియ పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, రోజువారీ ప్రగతిని తనకు నివేదించాలని ఆదేశించారు. బీ.ఎల్.ఓలకు సహకారం అందించేలా వీ.ఓ.ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో కూడిన వారిని వాలంటీర్లుగా నియమించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సరైన విధంగా పూరించడంలో వారికి సహకరించాలని హితవు పలికారు. ప్రతి బీ.ఎల్.ఓ వద్ద ఫొటోలతో కూడిన ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. వివరాల పరిశీలన సమయంలో అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జాబితాపై రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బీ.ఎల్.ఏలు స్థానికంగా అందుబాటులో ఉంటూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు బీ.ఎల్.ఓలకు తగిన సహకారం అందించాలని అన్నారు. ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఎన్యూమరేషన్ ఫారంలు సేకరిస్తూ బీఎల్ఓ లకు అందించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలు అందించే విషయంలో ఓటర్లు తాత్సారం చేయకుండా, వెంటనే ఫారాలను వివరాలతో నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐనేలకొండపల్లిమండల 21వమహాసభలనుజయప్రదం చేయండి

**డివైఎఫ్ఐ నేలకొండపల్లిమండల కార్యదర్శి రాసాల నవీన్**

**నేలకొండపల్లిజులై10 మీడియా టుడే ప్రతినిధి**



భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డీవైఎఫ్ఐ) నేలకొండపల్లి మండల21 వమహాసభలను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండలడీవైఎఫ్ఐ కార్యదర్శి రాసాలనవీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లిలో రాసాల నవీన్ మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం,ఉపాధి అవకాశాలు, విద్యా రంగ సమస్యలు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతంచేయాలనికోరారు.డీవైఎఫ్ఐ నేలకొండపల్లి మండల 21వ మహాసభలు2026 జులై 12వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకునేలకొండపల్లిలోని రావెళ్ల సత్యనారాయణ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనిజ తదితరులుపాల్గొంటారని నవీన్ తెలిపారు.యువత హక్కుల సాధన,సామాజిక సమస్యలపై పోరాటాలకు మరింత బలాన్ని చేకూర్చే విధంగా ఈమహాసభలు నిర్వహిస్తున్నామని, మండలంలోని యువత,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాసాల నవీన్ విజ్ఞప్తి చేశారు.

# గాలిపల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకలు చేపిచ్చిన మహిళలు

**వర్షాలు కురవాలని కప్పతల్లి ఆడిన గ్రామస్తులు**

**వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడిన మహిళలు**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**

**మీడియా టుడే , జూలై 10**





ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి తో పాటు గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురవాలని సాంప్రదాయంగా కప్పతల్లి ఆట ఆడుతూ మహిళలు గ్రామదేవతలకు . జలాబిషేకలు చెపించారు. ప్రతి ఇంటికి కప్పతల్లిని తీసుకెళ్లగా మహిళలు బిందెలతో నీళ్లు పోసి వరుణదేవుడిని ప్రార్థించారు. అనంతరం మహిళలు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో " బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో " అని పాట పాడుతూ ఆట ఆడారు , అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు వరుణ దేవుడిని కరుణించమని వేడుకునే కప్పతల్లి ఆట ఆడటం అనాదిగా వస్తున్న ఆచారమని,కప్పను నీటితో తడిపితే వరుణు దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడనే విశ్వాసంతో ఈ సంప్రదాయాన్ని ఇంకా కొనసాగిస్తున్నామని అన్నారు .

# కొత్తగూడెం వైపు జనసేన దృష్టి 12న డా. గడల శ్రీనివాసరావు పర్యటన

**ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఏర్పాట్లు - ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారీగా తరలిరానున్న జనసైనికులు**



**కొత్తగూడెం,జూలై 10** వినోద్ మీడియా టుడే జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్, డా. జి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. గడల శ్రీనివాసరావు ఈ నెల 12న కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా విద్యానగర్ కాలనీలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న జనసేన ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నట్లు ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు జోగారావు తెలిపారు. గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రస్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విస్తృత సేవలు అందించామని, ఉచిత మెగా వైద్య శిబిరాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, మెగా జాబ్ మేళాల ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి కల్పించిన కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో ట్రస్ట్ భవిష్యత్ సేవా కార్యక్రమాలతో పాటు జనసేన పార్టీ బలోపేతంపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు, ట్రస్ట్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం.ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరగనున్న ఈ సమావేశం జనసేన రాజకీయ, సేవా కార్యక్రమాలకు మరింత ఊతమివ్వనున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ - 23 మంది లబ్ధిదారులకు - మంజూరు పత్రాల పంపిణీ**

**భైంసా, జూలై 10: మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా మండలంలోనీ పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నివాసం లో తన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు శాశ్వత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూరుస్తోందని చెప్పారు.గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా పేదలకు గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు అందలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రస్తుతం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ గృహ పథకం ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇళ్ల మంజూరులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నీరజ్ కుమార్, సర్పంచ్‌లు సిరం సుష్మారెడ్డి, సిరం రాజమణి శ్రీనివాస్, అప్పాల రాకేష్, అశోక్,



సుధాకర్, గంగాప్రసాద్, బాలాజీ పటేల్తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడిగా మరొకసారి ఎన్నికైన

# కీత వెంకన్నకి చిలుకూరు మీడియా మిత్రుల గౌరవ సన్మానం



**చిలుకూరు: జూలై 10(మీడియా టుడే)**

గౌరవ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు పద్మావతి రెడ్డి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడిగా మరియొక పర్యాయం కీత వెంకన్నని నియమించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని పార్టీ కార్యకలాపాలు మరియు మ్యానిఫెస్టోనీ తెలియపరుస్తూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేసినటువంటి అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ ఓటర్ల శాతమును పెంచే దిశగా నిస్వార్ధమైన సేవలు అందించినందుకు గాను వారి కష్టాన్ని గుర్తించి మరియొక పర్యాయం మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ సందర్భంగా చిలుకూరు మండలంలోని కొందరు మీడియా మిత్రులు గౌరవ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు, వేముల వెంకటేష్ (మీడియా టుడే) షేక్ మీరా సాహెబ్(ప్రజావాణి )కృష్ణమూర్తి(విజన్ ఆంధ్ర), కాంపాటి శ్రీనివాసరావు( ఉదయం), మల్లెపంగు ఉపేందర్ (ప్రజాపక్షం), కందుకూరి వంశీకృష్ణ (జనం సాక్షి), ముక్క వెంకన్న (నేటి సాక్షి) తదితరులు పాల్గొన్నారు

## రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డిరైతు ఆశీర్వాద సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండలం నుండి 73 బస్సులలో, కార్లలో, ఆటోలు ట్రాలీలలో దాదాపు 5,000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తరలించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, గార్లచే15 రోజుల ముందు నుండి సన్నాహక సభలు, కాంగ్రెస్ పార్టీ హయాంలో రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారాలు నిర్వహించి సమావేశాలు పెట్టించడం జరిగిందని, అందుకే భారీ ఎత్తున శ్రేణుల కదలిక జరిగిందని, మరొకసారి కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని రుజువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవోలు, ఏపిఎం వెలుగు అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, సర్పంచ్ ధరావత అనురాధ,మాజీ ఎంపీపీ



సరిరాం నాయక్, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మొగిలి శ్రీను, మేకపోతుల సాయన్న, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు, మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుని కుటుంబానికి పరామర్శించి

# ఆర్థిక సహాయం ఎల్లప్పుడూ అండగా ఉంటాం భూక్య జంపన్న



**ములుగు జిల్లా గోవిందరావుపేట జులై10(మీడియా టుడే)** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం రాంనగర్ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు జన్ను సుధాకర్ తల్లి కీ.శే. జన్ను లక్ష్మీ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జన్ను సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన భూక్య జంపన్న, వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ ఉద్యమకారులు, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి, భవిష్యత్తులో కూడా అన్ని విధాలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్,రామ్ నగర్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్, దుంపలగూడెం సర్పంచ్ సీతారాం నాయక్, బాలాజీ నగర్ సర్పంచ్ మాలోతు గాంధీ, సీనియర్ నాయకులు కృష్ణారావు, అజ్మీర సమ్మయ్య, భగవత్, సారయ్యమండల మాజీ యూత్ అధ్యక్షుడు జన్ను రాంబాబు,కొంపెల్లి రవీందర్, వార్డ్ నెంబర్ మౌనిక చందు, బానోతు రాజు నాయక్, జన్ను ఐలయ్య, దామరాజు రవీందర్, ఆలోత్ ప్రశాంత్, అజ్మీర సుమన్, కిషోర్, మహమ్మద్ అఖిల్ మైనార్టీ నాయకులు, వంశీ, కళ్యాణ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీలో చేరిన మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 10.** నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత సామాజిక కార్యకర్త మీసాల ఫౌండేషన్ అధినేత మీసాల శ్రీనివాసరావు శుక్రవారం హైదరాబాద్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీలో చేరారు.అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మీసాల శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మీసాల శ్రీనివాస్ తమకు 20 సంవత్సరాల అనుబంధం కలదని అదే విధంగా మీసాల ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతోషకరమనిఅన్నారు.అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు చేరువై జనసేన సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ... జనసేన సిద్ధాంతాలు ప్రజా సేవకు పార్టీ కట్టుబాటు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



## ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే పై అవగాహన కార్యక్రమం



**నిజామాబాదు జులై 10( మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ లోని 42,41,40,17,11,8,27,34 డివిజన్‌లలో నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో సర్ (ూ×=) ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ార్యక్రమంలో ఆయనతో పాటు dŸsY(SIR) ప్రక్రియ అర్బన్ కో ఆర్డినేటర్ ఆకుల లలిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ సర్ (ూ×=) ప్రక్రియ అనేది ఎంతో కీలకమైనది, అందరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫామ్ లు నింపాలన్నారు. గత 2002 ఓటరు జాబితాలో ఉన్న విధంగా వివరాలు సమర్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు తమ బూత్ లలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎన్యూమరేషన్ ఫాంలు నింపడంలో సహాయం చేయాలన్నారు. అదేవిధంగా బిఎల్ ఏ సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు తమకు ఇచ్చిన డివిజన్ లలో సర్(ూ×=) ప్రక్రియను బిఎల్ ఏ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు తమ బూత్ లలో బిఎల్ ఏ కు సహాయపడాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఎల్ ఏ సూపర్వైజర్లు అవీన్, సాయి బసవ,శివ చరణ్,బంటు బలరాం,శోభన్,లవంగ ప్రమోద్, డివిషన్ ఇంచార్జి లు రమేష్,అన్వర్, కరీముద్దీన్, సాయిలు,నరేందర్, ప్రవీణ్ గౌడ్,మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల విద్యాధికారి నియామకం



**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నూతన మండల విద్యాధికారిగా జి.ప. ఉ.పా.కొరటికల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పానుగంటి వెంకట రామ్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్జేడీ ఉ డిఇఓ కార్యాలయం నుంచి ఆత్మకూరు(ఎం)మండల ఎంఇఓ(ఎఫ్ఏసీ)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.శుక్రవారం రోజు మండల కేంద్రంలోని ఎంఆర్సీ నందు బాధ్యతలు చేపట్టడం జరిగినది.అనంతరం నూతన మండల విద్యాధికారిని కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది.

## శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివి కృషి ప్రశంసనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి**



**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ ఆఫీసులో శుక్రవారం రోజు జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా " నేను ఆడపిల్లను " అనే వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడుతూ శాస్త్రజ్ఞానం ద్వారా మూఢవిశ్వాసాలను అశాస్త్రీయ భావాలను ఎండకట్టడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక మౌలిక స్వభావాలను గుర్చి సమగ్రమైన శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం, వాటికి పరిష్కారాలను అన్వేషించడంలో జె వి వి కృషి బాగుందని అన్నారు. ప్రకృతి పానీయాలను సేవించాలని, కాలుష్య నియంత్రణ ఉండాలని ప్లాస్టిక్ వ్యతిరేక పోరాటాలు జీవవైద్యాన్ని కాపాడుకోవడం కోసం విశేష కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల కోసం సైన్సు, ప్రగతి కోసం సైన్స్ సాలంబలం కోసం సైన్స్ అనే ఆశలతో జనవిజ్ఞాన వేదిక ముందుకు వెళ్తుందని అన్నారు. దీంతోపాటు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు పారదోలుటకు కూడా కృషి చేస్తుందని అన్నారు. నేను ఆడపిల్లను అందుకే నేను తప్పక చదవాలి అనే వాల్ క్యాలెండర్ కు విశేష స్పందన లభించిందని ఆడపిల్లలు చదువుకోవాలనే జనవిజ్ఞాన వేదిక చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. మీరు నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్ని ఆకట్టుకుంటున్నాయని అన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎన్. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చెకుముకి, సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక అనునిత్యం ప్రజల్లో,విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవడం కోసం ప్రయత్నం చేస్తుందని, మాసైన్స్ సంస్థ అభివృద్ధికి మీ అందరి సహకారాలు కావాలని మా సంస్థలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు కే. అమరేందర్, జి సి డి ఓ రాధ, సెక్టోరల్ ఆఫీసర్స్ నాగిరెడ్డి, అయ్యంగార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో sసర్ కేంద్రాలను పరిశీలించిన బిజెపి యాదాద్రి భువనగిరి సర్ ఇంచార్జి వట్టిపల్లి శ్రీను



**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సర్ కేంద్రాలను పరిశీలించిన భారతీయ జనతా పార్టీ సర్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జీ వట్టిపల్లి శీను శుక్రవారం రోజు పరిశీలించడం జరిగింది. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సర్ 70 శాతం అయినందుకు బిఎల్ఓ లను అభినందించినారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చుయ్య,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా,సర్పంచ్ బీసు ధనలక్ష్మి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్,బిఎల్వో లు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసీఎస్ నూతన చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డిని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పిఏసీఎస్ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని,పిఏసీఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జనగాం ఉపేందర్ రెడ్డిని సన్మానించడం జరిగింది.

# ఖమ్మంలో ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** స్థానిక నెహ్రూ నగర్ ప్రాంతంలో పాత భద్రాద్రి బ్యాక్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శుక్రవారం భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి క్రిష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ హాస్పిటల్లో జనరల్ వైద్య సేవలతో పాటు న్యూరో సైకియాట్రీ, డెర్మటాలజీ, ఈఎన్ టీ, డెంటల్, ఓఎంఎఫ్ఎస్, క్రిటికల్ కేర్, వంటి ప్రత్యేక సదుపాయాలతో 24 గంటల పాటు సేవలందించడానికి ఆస్పత్రిని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. జనరల్ వార్డు, స్పెషల్ రూమ్స్, ఐసీయూ, ల్యాబ్ తో పాటు అంబులెన్స్ సర్వ సన్నదంగా వ్యాదిగ్రస్తులకు సత్వరం వైద్య సేవలకు సిద్ధంగా ఉంచామని ఆస్పత్రి యాజమాన్యం పిట్టల శ్రీకాంత్ రాజ తెలిపారు. ప్రమీల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవ డాక్టర్ కన్నెగంటి శివరామక్రిష్ణ (ఎండీ జనరల్ మెడిసిన్), డాక్టర్ మోపర్తి సురేష్ బాబు (ఎండీ పీడియార్టిక్), డాక్టర్ పరుచూరి వెంకటేశ్వర రావు (ఎండీఎస్), డాక్టర్ జంగాల సునిల్ కుమార్ (డీఎం గ్యాస్ట్రో), డాక్టర్ కె.స్వర్ణ కుమారి (డీజీఓ), డాక్టర్ భరత్ బాబు (ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ కె. రవికుమార్ ,డాక్టర్ రమేష్ రెడ్డి ఆలంపాటి(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ వరుణ్ జొన్నలగడ్డ (ఎంఎస్ న్యూరో సర్జన్) లతోపాటు పలువురు జూనియర్ డాక్టర్లు వివిధ ఆస్పత్రుల యాజమాన్యాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు ఆస్పత్రి మెనేజ్ మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మంచిగా వైద్య సేవలను అందించి, ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అభిలాష్ రెడ్డి, కీర్తి ప్రవళికాను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాతీ ఆస్పత్రి మేనేజ్ మెంట్ లక్ష్మణ్ రావు, స్పర్శ ఆస్పత్రి మేనేజ్ మెంట్ భాస్కర్ రెడ్డి, శశి ఆస్పత్రి మేనేజ్ మెంట్ శ్రీను, క్యూర్ ఆస్పత్రి మేనేజ్ మెంట్ వాసు, నందన ఆస్పత్రి మేనేజ్ మెంట్ పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస ఆస్పత్రి మేనేజ్ మెంట్ వెంకన్న, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ వెంకటా చారీ, ఉపాధ్యక్షుడు వెంకట రామయ్య, కార్యదర్శులు టీ.రాము, శ్రీనివాస రావు, బీ.వెంకటేశ్వర్లు, టి శ్రీనివాస రావు, ఆర్ఎంపీ డబ్లుఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొండల రావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కొమరయ్య, మైనార్టీ జిల్లా గౌరవ అధ్యక్షుడు హస్సన్, లంబాడీ హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రూరల్ మండల అధ్యక్షులు పి.భాస్కర్, తిరుమలాయ పాలెం మండల అధ్యక్షులు నారాయణ, కూసుమంచి మండల అధ్యక్షులు యాదగిరి, ముదిగొండ మండల అధ్యక్షులు ఉపేందర్, చితకాని మండల కార్యదర్శి నాగేశ్వరరావు, కొణిజర్ల మండల అధ్యక్షులు రామారావు, అర్బన్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాంపెల్లి మండల అధ్యక్షులు దుస్సా మనోహర్, కారేపల్లి మండల అధ్యక్షులు వీరయ్య చౌదరి, ఇల్లెందు మండల అధ్యక్షులు మల్లిఖార్జున్, ఏన్కూరు మండల సెక్రెటరీ మధు, తల్లాడ మండల అధ్యక్షులు పాషా, కురవి మండల అధ్యక్షులు సురేందర్, సీరోలు మండల అధ్యక్షులుశ్రీనివాస్, మరిపెడ మండల అధ్యక్షులు మురళి, నెల్లికుదురు మండల అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిపై నమ్మకం అడ్మిషన్లు ముమ్మరం

**150 నూతన చేరికలు - పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల**

**సర్కారు బడికే సై.- ఎండి .సలీం షరీఫ్,ఎం ఈ ఓ కోదాడ**

**కోదాడ, జూలై 10 (మీడియా టుడే)-:** శుక్రవారం నాడు పిఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో ఈ విద్యా సంవత్సరం నూతన చేరికలు 150 కు చేరిన సందర్భంగా ఎండి. సలీం షరీఫ్ ఎంఈఓ కోదాడ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమిష్టి కృషి, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం గత విద్యా సంవత్సరం సాధించిన ఫలితాలు నిర్వహించిన కార్యక్రమాలకు పాఠశాలపై తల్లిదండ్రులకు నమ్మకం కుదిరింది ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పెరుగుతున్నాయని తెలిపినారు. రానున్న విద్యా సంవత్సరంలో మరింత సమిష్టి కృషితో జిల్లా స్థాయి టాపర్ గా అత్యున్నత ఫలితాలు సాధన తో పాటు విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు.150 అడ్మిషన్లకు దోహదపడి న అంశాలు పటిష్టమైన బోధన, అభ్యసన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడం తో ఎస్ ఎస్ సి పరీక్షలలో డివిజన్ టాపర్స్ గా , . 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం.... పాఠశాలలో డిజిటల్, ఏఐ, కంప్యూటర్ శిక్షణతో నాణ్యమైన విద్య అందించడం. ... పాఠశాలలో చదువుతోపాటు, విద్యార్థి సమగ్ర వికాసం కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహణ తో జిల్లాస్థాయిలోనే బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా నిలవడం.. .. విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, పాఠశాలలో వసతులు సౌకర్యాలు అనుకూలంగా ఉండటం... బడిబాట... ప్రభుత్వ పాఠశాల పై విద్యార్థులు తల్లిదండ్రులు కు ఏర్పడిన నమ్మకం.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు ,సిబ్బంది, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.




# ఆలేరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకుంటే మంత్రులను రోడ్ల మీద తిరగనివ్వం**

**వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు**




**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర మంత్రులను రోడ్ల మీద తిరగనివ్వమని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.తెలంగాణ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని పి.డి.ఎస్.యూ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా నాయకులు కందుల మధు, పి.వై.ఎల్. రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. బంద్ అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటివరకు విద్యారంగంలో ఉన్న సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కెసిఆర్ ప్రభుత్వాన్ని తిట్టి విద్యార్థులకు నేను న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల కాలంలో విద్యార్థులకు చేసింది ఏదీ లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదించి గ్రామీణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నారని,పేద విద్యార్థులను విద్యకు దూరం చేసి మిగతా వారిని ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారని, దానిలో భాగమే ఈ 23 వేల స్కూళ్ల మూసివేత అని,అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను,టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ముఖ్యంగా పెండింగ్లో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయాలని, కొత్త జీఓల పేరుతో విద్యార్థులను మోసం చేసే ఆలోచనలు మాని వెంటనే స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ స్కూళ్లను కేటగిరీలుగా విభజించి ఫీజులను నియంత్రించాలని, విచ్చలవిడిగా కార్పొరేట్ స్కూల్ లకు ఇస్తున్న అనుమతులను రద్దు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, మొత్తం మధ్యాహ్న భోజన పథకాలని ప్రైవేట్ సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పజెప్పాలని, ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రిని మంత్రులను రోడ్ల మీదికి రాకుండా అడ్డుకుంటామని, గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ పాలకులకు కూడా పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, ఎస్.ఎఫ్.ఐ. మండల అధ్యక్షుడు మద్దెల సాయి, ఎం.డి. లతీఫ్,గణేష్, పి.డి.ఎస్.యూ. జిల్లా నాయకులు ప్రణయ్, మహేష్, చందు, చరణ్, లవన్, బన్నీ, కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4వేల పాఠశాలలుగా కుదించాలనే ఆలోచనలను మానుకోవాలి

**రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి- బందు విజయవంతం**

**మిడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:** వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్.ఎఫ్.ఐ పి.డి.ఎస్.యు ఎ.ఐ.ఎస్.ఎఫ్ శుక్రవారం రోజున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికై రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా ఆలేరు మండల కేంద్రంలోని అన్ని విద్యాసంస్థలను బందును విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఉదయ్,జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4000 లకు కుదించాలనే ఆలోచన మానుకోవాలని లేకుంటే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది.అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించాలని మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి.ప్రైవేట్ కార్పొరేట్ వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్ర చట్టం తేవాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డీఈవో మరియు లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి జీవో నెంబర్ 7 8 9 లను రద్దు చేయాలి.ఇంటర్ కళాశాలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలి. అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలలో హాస్టల్స్ గ్రూపులను సొంత భవనాలను నిర్మించాలని ప్రతి పాఠశాలలో కంప్యూటర్ లాబ్సికం ఏర్పాటు చేసి అధునాతన భవనాలు నిర్మించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని ప్రతి పాఠశాలకు కరెంట్ ఇంటర్నెట్ త్రాగునీరు వంట షెడ్లు మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలని విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. ఐసీసీ కమిటీ నిర్ణయించాలి. రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి.కాంగ్రెస్ విద్యా రంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలు చేసి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఉచిత లాప్టాప్లు అందించాలి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్ నోట్బుక్స్ వ్యతిరే కేంద్రాలను మూసివేయాలి.నూతన ఎడ్యుకేషన్ పాలసీని 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఈ బందుకు ముఖ్య డిమాండ్ అని అన్నారు.వెంటనే వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.రాష్ట్రంలో విద్యార్థులందరినీ ఏకం చేసి వామపక్ష విద్యార్థి సంఘాలు అన్ని ఏకమై సీఎం క్యాంప్ ఆఫ్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం ఉదయ్,ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు మరియు ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి




గణేష్ సభ్యులుబి.కుమార్, పి.వై.ఎల్. మామిడాల మహేష్,ప్రణయ్, తమ్మడి చరణ్,దార చందు,లవన్, బన్నీ,కిరణ్,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ యాదాద్రి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో

# నేడు (శనివారం రోజు)నాగన్న సంతాప సభ

### జయప్రదం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్ధులు పిలుపు



**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:**
అరుణోదయ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నేడు(శనివారం రోజు)నిర్వహించనున్న విప్లవ సాంస్కృతిక యోధుడు నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్ధులు పిలుపునిచ్చారు.ప్రజా సాంస్కృతికోద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాగన్న సేవలను స్మరించుకునేందుకు ఈ సంతాప సభను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రజా కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాగన్న తన పాటల ద్వారా ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చారని, అణగారిన వర్గాల పక్షాన నిలబడి ప్రజా చైతన్యాన్ని పెంపొందించడంలో విశేష పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. నేటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, నాగన్న చూపిన పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సంతాప సభలో ఆయన జీవితం, ఉద్యమ ప్రస్థానం, ప్రజా సాంస్కృతిక రంగానికి చేసిన సేవలపై పలువురు వక్తలు మాట్లాడనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాకాల నరేష్,పాకాల సరిత, మామిడాల ప్రవీణ్, కల్లెపు ప్రణయ్, ఇక్కిరి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండల పిఎసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార

# కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసీఎస్)నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలేరు మండల పిఎసీఎస్ చైర్మన్‌గా జనగాం ఉపేందర్ రెడ్డి,ఆయనతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు, సహకార సేవలు పారదర్శకంగా అందించి పిఎసీఎస్ లను మరింత బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరవేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ



అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,పిఎసీఎస్ సభ్యులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలి

### ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

### పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐవైఎఫ్, పివైఎల్




**కోదాడ, జూలై 10 (మీడియా టుడే)–:**
విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పులి రాఖి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి చంద్రరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొండల్, పివైఎల్ జిల్లా కార్యదర్శి డి రవి, టిఆర్ఎస్వి పట్టణ నాయకులు సాయి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఈరోజు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను కుదించి నాలుగు పాఠశాలలుగా ఏర్పాటు చేస్తానని స్వయన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం అంటే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాల పట్ల ఎంత కుట్ర పన్నుతున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి విద్య వ్యాపారాన్ని అరికట్టాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టు భర్తీ చేయాలని, విద్యార్థులకు అందించాల్సిన పాఠ్యపుస్తకాలు, 2 జతల దుస్తులు వెంటనే అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పివైఎల్, బిఆర్ఎస్వి సంఘాల నాయకులు ఉదయ్ కిరణ్, రామకృష్ణ సురేష్ నవీన్ సతీష్ సైదులు పరమేష్ పరశు రాం మహేష్ కళ్యాణి సంధ్య అనురాధ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయవాదమే

## భారతజాతికి శ్రీరామరక్ష

**నిజామాబాదు జులై 10 (మీడియా టుడే ప్రతినిధి):**
న్యాయవాద సమాజంలో జాతీయవాదాన్ని పెంపొందించడానికి అవిరళ శ్రమిస్తున్నట్లు న్యాయవాద పరిషత్ రాష్ట్ర కోశాధికారి హైకోర్టు న్యాయవాది మంగులాల్ అన్నారు.నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిచారు.ఇండియన్ పినల్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో నూతన చట్టాలకు ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో రూపకల్పన జరిగిందని ఆయన తెలిపారు.భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అనే మూడు భారత మూలాలు ఉన్న చట్టాలు దేశ గొప్పతనాన్నిచాటుతున్నాయని తెలిపారు.దేశ గొప్పతనం చట్టాలలోనే ఉన్నదని ఆయన అన్నారు. న్యాయవాదులకు న్యాయ విజ్ఞానం అందిచడంలో న్యాయవాద పరిషత్ కృషి చేస్తున్నాదని పేర్కొన్నారు. ప్రతి రంగంలో భారతీయ మూలాలు నింపడమే నినాదంగా పరిషత్ పని విధానం ఉన్నదని అన్నారు. న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జాతీయ వాద దృక్పథంతో న్యాయవాదుల సంక్షేమం కోసం సామాజిక బాధ్యత గా పని చేస్తున్నదని తెలిపారు. సమావేశంలో పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి



కృష్ణనంద్ జిల్లా కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు ,రాజ్ కుమార్ సుబేధార్,సాయి రెడ్, గంగా ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, మాణిక్ రాజు,విగ్నేష్, బిట్ల రవి, మద్దేపల్లి శంకర్, ఉదయ కృష్ణ,పిల్లి శ్రీకాంత్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోదాడకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాక



**కోదాడ, జూలై 10 (మీడియా టుడే)–:**
నేడు కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేయనున్నారు.కోదాడ లో రూ. 16.92 కోట్లతో నూతన ఆర్టీసీ డిపో నిర్మాణానికి శంఖుస్థాపన బాలాజి నగర్ లో రూ. 50 కోట్లతో నిర్మాణంలో ఉన్న జవహర్ నవోదయ పాఠశాల పనుల పరిశీలనకోదాడ పట్టణంలో రూ. 3 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఈద్గా పనుల పరిశీలనకోదాడ పట్టణంలో రూ. 8 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి భవనం ఒ గెస్ట్ హౌస్ పనుల పరిశీలనకోదాడ పట్టణంలో రూ. 5 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ పనుల పరిశీలనకోదాడ పట్టణంలో రూ. 2 కోట్లతో నిర్మాణంలో ఉన్న షాదీ ఖాన పనుల పరిశీలనకోదాడ మండలం, దొరకుంట లో రూ. 14 కోట్లతో కాపుగల్లు ఆర్ అండ్ బి శరోడ్డు నుండి దొరకుంట వరకు బీట్ రోడ్డు శంఖుస్థాపన అనంతగిరి మండలం, శాంతి నగర్ లో రూ. 54.03 కోట్లతో రాజీవ్ గాంధీ శాంతి నగర్ ఎత్తిపోతల పనుల పరిశీలన అనంతగిరి లో రూ. 30 కోట్ల తో కోదాడ నుండి అనంతగిరి వరకు బీట్ రోడ్డు శంఖుస్థాపన మునగాల మండలం, ఆకుపాముల లో రూ. 10 కోట్లతో నిర్మాణంలో ఉన్న నాక్ భవన పనుల పరిశీలన మునగాల మండలం, కృష్ణా నగర్ లో రూ. 28.19 కోట్లతో ఆర్ 9 ఎత్తిపోతల పనుల పరిశీలన మునగాల మండలం, తాడ్వాయి లో రూ. 24 కోట్లతో ఎన్ హెచ్ 9 నుండి నేలమర్రి వరకు బీట్ రోడ్డు శంఖుస్థాపన మోతె లో మోతె ఎత్తిపోతల పథకం రైతులతో సమావేశం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొనున్నారు.

# వైటీపీఎస్ టెండర్లను రద్దు చేయాలి

### ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీపీపీలో 19వ రోజు నిరసన

**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే జూలై 10**
గణపురం మండలం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు నిర్వహణ విభాగాల ప్రైవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 19వ రోజు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపా రు. వైటీపీఎస్ ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకుని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడంతో పాటు ఉద్యోగుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ళ7:36 జూఎ, 10/7/2026ర ం91 90003 33035: జాతీయ రహదారి నిర్మాణం ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి.




## వృధాగా పోతున్న గోదావరి జలాలను కన్నెపల్లి నుండి ఎత్తిపోసి గంధమల్ల బస్వాపూర్ ప్రాజెక్టులకు మళ్లించాలనీ కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ధర్నా

**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం రోజు కలెక్టరేట్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వృదాగా పోతున్న గోదావరి జలాలను కన్నెపల్లి నుండి ఎత్తిపోయాలని అలాగే గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టులకు మళ్లించాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ఎస్ఐఆర్ సద్వినియోగం చేసుకోవాలి

### కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్
### మీడియా టుడే

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 10**



ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కోరారు.శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ,10వ,22వ, వార్డుల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా ఎస్ఐఆర్ కార్యక్రమాలను కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు పంపిణీ చేశారు.అదేవిధంగా వారు 10వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ షేక్ ఏజాస్,తో కలిసి ఇందిరమ్మ లబ్ధిరాలి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు చిత్తారీ ఎల్లమ్మ శ్రీనివాసులు,షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ యాహియఖాన్,నాయకులు చంద్రకాంత్ రెడ్డి,గణేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# జోయాలుక్కాస్ షోరూమ్‌లో అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలు

### నగర మేయర్ కూరగాయల ఉమారాణి.

### జోయాలుక్కాస్ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఉత్సవం.

### జూలై 10 నుండి జూలై 26 వరకు నిర్వహణ...

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 10.:**



అతివలకు అద్భుతమైన డిజైన్లలో ఆభరణాలను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జ్యువెలర్ జోయాలుక్కాస్ షో రూమ్ లో అందుబాటులో ఉంచడం ఆనందంగా ఉందని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. శుక్రవారం నగరంలోని జోయాలుక్కాస్ షో రూమ్ ఏర్పాటు చేసిన బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఈ నెల 10 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు నిజామాబాద్ షోరూమ్‌లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో వినియోగదారులను మంత్రముగ్ధులను చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.ఈ ప్రత్యేక ప్రదర్శన వజ్రాభరణాలలో కళాత్మకత,సొగసు, నవీనత యొక్క అసాధారణ వేడుకను వాగ్దానం చేస్తుందని, అద్భుతమైన వధువుల ఆభరణాల నుండి రోజువారీ ధరించడానికి చక్కటి సమకాలీన డిజైన్‌ల వరకు విభిన్నమైన శ్రేణిని కలిగి ఉన్న ఈ ప్రదర్శన,నిలిచే హస్తకళను ఆధునిక అభిరుచులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు.. ఇవి అసాధారణమైన వివరాలను డిజైన్ శ్రేష్ఠతను ప్రతిబింబిస్తుంది,షో సమయంలో పరిమిత కాలం వరకు మాత్రమే లభిస్తాయన్నారు. తెలంగాణ జోన్ రీజినల్ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ,బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతను సొగసు,వ్యక్తిత్వాన్ని ప్రతిధ్వనించే ఆభరణాలను సృష్టించాలనే అభిరుచిని చాటుతుంది. తెలంగాణా ఎల్లప్పుడూ ప్రత్యేకమైనది, వినియోగదారులకు ఈ ప్రత్యేకమైన సేకరణను అందించడం ఆనందంగా ఉంది, వారికి వజ్రాలను వాటి అత్యంత అద్భుతమైన రూపంలో అనుభవించే అవకాశాన్ని కల్పిస్తుందాన్నారు.ఈ ప్రదర్శన యొక్క ఆకర్షణకు తోడు,షో వ్యవధిలో లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఉచిత గోల్డ్ కాయిన్ అందిస్తుందని ఇది వేడుకను మరింత లాభదాయకంగా చేస్తుందన్నారు.బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో జూలై 26 తేదీ వరకు జోయాలుక్కాస్ నిజామాబాద్ షోరూమ్‌లో ప్రత్యేకంగా జరుగుతుందన్నారు . నగల ప్రియులు,పోషకులు ఆకర్షణీయమైన వజ్రాల ప్రపంచంలో మునిగిపోవడానికి ఆహ్వానించబడతరని ఇక్కడ ప్రతి నగ లగ్జరీ,భావోద్వేగం శాశ్వత సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ సుజాత,టి రాజరాజేశ్వరి,డాక్టర్ కాలె ఐశ్వర్య, గజవాడ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గద్దె దిగుతారా పొలాలకు నీళ్లు ఇస్తారా మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూలై10/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వృధాగాపోతున్న గోదావరిజలాలు కన్నెపల్లి నుండి ఎత్తిపోసి గందమల్ల, బస్వాపూర్, ప్రాజెక్టులకు మల్లించాలని ధర్నా లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,వారు మాట్లాడుతూ గోదావరిలో వృధాగాపోతున్న లక్షక్యూసెక్కుల జలలను ఆపాలి.గద్దె దిగుతారా పొలాలకు నీళ్ళు ఇస్తారా కన్నెపల్లి పంపుహౌజ్ నుండి గోదావరి జలాలు ఎత్తిపోయాలి.కాళేశ్వరం జలాలు ఇవ్వలేని ప్రభుత్వం రాజీనామా చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ వెల్మినేటీ సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# రూ10తోమీసేవాకేంద్రంలో యూరియాబుక్ చేసుకోవచ్చు

**నేలకొండపల్లి వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరవింద్ వెల్లడి**




**నేలకొండపల్లిజూలై11మీడియాటుడే,**
తెలంగాణలోని రైతులకు మరింత ఊరటనిస్తూ వ్యవసాయ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది.స్మార్ట్‌ఫోన్ వాడకం తెలియక లేదా సాంకేతిక ఇబ్బందులవల్ల ప్రభుత్వ అధికారిక 'ఫర్టిలైజర్ యాప్' ద్వారాయూరియాబుక్ చేసుకోలేని రైతుల కోసం మీసేవ కేంద్రాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. కేవలంరూ.10నామినల్ రుసుముచెల్లించిరైతులుతమకు కావలసిన యూరియాను మీసేవ సెంటర్ల ద్వారాసులభంగాబుక్ చేసుకోవచ్చు.ఈ ప్రక్రియకోసం రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్ నంబర్, ప్రస్తుత సాగు విస్తీర్ణం మరియు పండిస్తున్న పంట వివరాలనుమీసేవ కేంద్రంలో అందించాల్సి ఉంటుంది.ఈ వివరాలన్నింటినీ సిస్టమ్‌లోనమోదుచేసిన తర్వాత, రైతు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ)వస్తుంది.ఆ ఓటీపీ ని వెరిఫై చేసిన వెంటనే బుకింగ్ ప్రక్రియ పూర్తయి,ఒక ప్రత్యేకమైన బుకింగ్ఐడీజారీఅవుతుంది. అయితే, రైతులు గమనించాల్సిన ముఖ్యమైన విషయంఏంటంటే. ఈ బుకింగ్ ఐడీకి పరిమిత కాల పరిమితి ఉంటుంది.యూరియా బుక్ చేసినతేదీనిమినహాయించి, ఆ తర్వాత కేవలం 48 గంటల పాటు(రెండు రోజులు)మాత్రమే ఈ ఐడీ చెల్లుబాటులో ఉంటుంది.అందువల్ల రైతులు నిర్దేశిత గడువు ముగిసేలోపే తమకు కేటాయించిన డీలర్ లేదా సొసైటీ వద్దకు వెళ్లి, ఆ బుకింగ్ ఐడీని చూపించితమ యూరియా స్టాక్‌ను సేకరించుకోవాల్సి ఉంటుంది. గడువు దాటితే బుకింగ్ రద్దవుతుంది.కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సకాలంలో ఉపయోగించుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరవింద్ చెప్పారు.

# జాతీయ రహదారి నిర్మాణం ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి.

## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి జూలై10:-** జిల్లాలో జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా భూసేకరణ పురోగతిని పరిశీలించారు.సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్, రహదారి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తయి రహదారి నిర్మాణం ముగిసిందని, మరికొన్ని సెక్షన్లలో భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు.భూత్పూర్ మండలంలోని కోడూరు--హస్నాపూర్ గ్రామాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనుల పై కూడా చర్చించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకుండా భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు.జడ్చర్లలో జాతీయ రహదారి పక్కనున్న ఇన్‌స్పెక్షన్ బంగ్లా భూములకు సంబంధించిన అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులపై కూడా సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలు పూర్తయిన వెంటనే అవార్డులు జారీ చేయాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాజీవ్ భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో ఉన్న సమస్యలను వెంటనే పరిశరించి మిగిలిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన రిజర్వాయర్‌లకు సంబంధించిన భూసేకరణ అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భూసేకరంకు సంబంధించి ప్రభుత్వానికి పంపాల్సిన నివేదికలు, ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా పంపించాలని సూచించారు. ఉదండపూర్ రిజర్వాయర్ కు సంబంధించి రైతులకు పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసుల పరిష్కారం, హైకోర్టులో ఉన్న కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. భూసర్వేలను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు లైసెన్స్ సర్వేయర్లను వినియోగించాలని, రోజువారీ పురోగతిపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఉదండాపూర్ పునరావాస పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణను కూడా సత్వరం పూర్తి చేసి, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, అర. డి.ఓ నవీన్, భూ సర్వే రికార్డుల శాఖ ఎ. డి అశోక్, చీనా× అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

## దోమల నివారణపై అవగాహన



**జగదేవ్‌పూర్: జూలై10, మీడియా టూడే)**
జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గజ్వేల్ డివిజన్ ఎపిడెమిక్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, నిల్వ నీటి తొలగింపు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు మాట్లాడుతూ, "పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష" అని పేర్కొన్నారు. గతంలో డెంగ్యూ కారణంగా గ్రామంలో ప్రాణనష్టం జరిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల నిఘా అత్యంత కీలకం

## కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే, జూలై 10 :**
కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ కమిషనరేట్ వ్యాప్తంగా మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం. యువత డ్రగ్స్, సైబర్ గేమింగ్ అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సాధించాలి. రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే 'రహవీర్' పథకం ద్వారా రూ.25 వేల బహుమతితిమ్మాపూర్ సర్కిల్ గన్నేరువరంశాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 9 సీసీ కెమెరాలను, పారువెల్ల గ్రామంలోని 8 సీసీ కెమెరాలను, గునుకుల కొండాపూర్ గ్రామంలో 4 కెమెరాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాసీంపేటలో విద్యార్థులు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సులో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,గన్నేరువరం ఎస్సై ఆవుల



నరేందర్ రెడ్డిలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**2.26 కోట్ల సీసీ రోడ్ల ప్రారంభం**

**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే జూల**



ై 10గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చెందిన నియోజకవర్గల సరసన ముందంజలో ఉంచుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండలం ఏలేటి రామయ్యపల్లి జడల పేట బౌసింగ్ పల్లి నైన్ పాక అందుకు తండా కాల్వపల్లి వోడితెల గ్రామాలలో రూ 2.26 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గంలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో నిలిపేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# విజయవంతమైన "రైతుఆశీర్వాద"మహాసభ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం "రైతు ఆశీర్వాద సభ"లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ-రాజకీయంగా పాలమూరు నాకు ప్రాణమైతే.. ఖమ్మం జిల్లా గుండెకాయ లాంటిది.2023 జూలై లో పొంగులేటి చేరిక సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఉప్పెనలా వచ్చి బీఆరెస్ ను బొంద పెట్టారు. సరిగ్గా ఇప్పుడు అదే జూలై లో బీఆరెస్ ను మళ్లీ మొలకెత్తనివ్వమని చింతకాని సభకు వేలాదిగా తరలి వచ్చిన మీకు అభినందనలు.2023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించి... పాపాల భైరవున్ని ఫామ్ హౌస్ లోనే బంధీ చేశారు జరగబోయే కురుక్షేత్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు.వచ్చే సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో జరగవు.2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26 కు పెరుగుతాయి 119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి.36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా..182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది భద్రాచలం రాములవారి మీద ఆన... ఇది ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల మాట రాస్కో చంద్ర శేఖర్ రావు... నీ దొంగ సర్వేలు చేసే దొంగ ఏజెన్సీలు గుర్తు పెట్టుకోండి.ఈ మాట కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తాం ప్రతీ సందర్భంలో ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకుంటోంది ఒకరిపై ఒకరికి నమ్మకం లేదు.. ఒకే ఇంట్లో రెండు గుంపులు.ఒకరిపై ఒకరు పోటీగా ఒకాయన కన్నెపల్లికి పోయి పంపులు ఆన్ చేయాలంటాడు.ఒకసారి మేడిగడ్డ కుంగితేనే ఇంత నష్టం జరిగింది... మళ్లీ నీళ్లు నింపితే భద్రాచలం రాముడు మునుగుతాడు ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోయాయి దుర్మార్గుడా...నీ దుష్ట రాజకీయాల కోసం మేడిగడ్డ నింపాలా అని అడిగితే సమాధానం లేదు.రేవంత్ రెడ్డి సర్వేలో కాంగ్రెస్ ఓడిపోతుందని దుష్ప్రచారానికి దిగారు ఎన్నికలు ఎప్పుడో తెలియకుండా, రిజర్వేషన్లు ఎలా మారుతాయో తెలియకుండా ఎవరైనా సర్వేలు చేస్తారా.. గెలుపు ఓటములు నిర్ణయిస్తారా?.జూబ్లీహిల్స్ లో ఇలాగే చెబితే జనం బీఆరెస్ ను బండకేసి కొట్టారు.బ్యాడుమేళం బ్యాచ్ లా బీఆరెస్ సర్వేల బ్యాచ్ తయారైంది.బీజేపీ లోకి వెళ్ళనని హరీష్ రావును కేసీఆర్ పై ఒట్టేసి చెప్పమను.నువ్వు ఎక్కడుంటావో తెలియదు.. మీ బావ ఎటు పోతాడో తెలియదు.బీఆరెస్ ను బీజేపీ లో విలీనం చేస్తారని నీ సొంత చెల్లెలే చెబుతోంది ఆంధ్ర కాంట్రాక్టర్లు బీఆరెస్ కి వందల కోట్లు ఇచ్చారని నీ సొంత చెల్లే చెప్పింది.బీఆరెస్ అమలు చేసిన షాది ముబారక్, రైతు బంధు పథకాలను మేం కొనసాగించడం లేదా?.ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం.రైతు భరోసా 12 వేలకు పెంచాం, రైతు రుణమాఫీ చేసి రుణవిముక్తులను చేశాం.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ నుంచి 26 పార్లమెంట్ స్థానాలకు 20 పార్లమెంట్ స్థానాలు గెలిపిద్దాం రాహుల్ గాంధీని ప్రధాని .భట్టి కోరికమేరకు మధిరకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తాం

# బస్సులో బంగారం చోరీ.....

**రాయికల్-మీడియా టుడే-జూలై 10:**




మహిళ బ్యాగ్ నుండి బంగారం మయం అయిన సంఘటన జగిత్యాల బస్టాండ్ లో జరిగింది. స్థానికుల, చూచిన వారి కథనం ప్రకారం శిరీష అనే మహిళ పాపతో కలిసి జగిత్యాలకు బస్సులో ప్రయాణిస్తుంది. అమె జగిత్యాలలో బస్సు దిగిన తర్వాత పాప వద్ద ఉన్న బ్యాగ్ పరిశీలించగా అందులోని రెండు తులాల బంగారు నక్లెస్ కనపించలేదు. తనతో బస్సులో ప్రయాణించిన ఇద్దరు మహిళలపై అనుమానం వచ్చి చుట్టుపక్కల వారి కోసం చూడగా వారు నిర్మల్ బస్సు ఎక్కినట్లు గుర్తించింది. కాని అప్పటికే బస్సు బయలుదేరింది. వెంటనే బాధితురాలు జగిత్యాల టౌన్ పోలీసులకు సమాచారం అందించగా వారు రాయికల్ ఎస్సై సుధీర్ రావుకు పోన్ లో చోరీ చేసిన మహిళల గురించి తెలిపారు. ఎఎస్సై దేవేందర్, పిసిలు వెంకటేష్, రాజేష్, క్రాంతిలు బస్సును రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ వద్ద ఆపి ఎవరిని బస్సు దిగకుండా బాధితురాలు వచ్చే వరకు ఆపారు. అనంతరం చోరీ చేసిన మహిళల గురించి బస్సులో వెతుకగా వారు అందులో లేరు. అనుమానిత మహిళలు అప్పటికే బస్సు దిగి తప్పించుకున్నారు. కేసు నమోదు చేసుకోని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్ధినికి ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-జూలై 10:**
రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి హర్షిని ట్రిబుల్ ఐటీలో సీటు సాధించింది. అమెకు ప్రోత్సాహకంగా శుక్రవారం విజేత యూత్ సభ్యులు 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువులో, ఆటల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు యూత్ తరుపున సహాయకరంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజ్ గోపాల్, లక్ష్మి నారాయణ, దిలిప్ కుమార్, నరేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-జూలై 10:**
రాయికల్ పట్టణంలోని 3వ వార్డు ప్రజలు తమ వార్డులో సిసి రోడ్డు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మున్సిపల్ మేనేజర్ వెంకట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో వర్షం పడితే రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి కూడా కష్టంగా మారుతుందని, డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై నిలిచి దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని, నల్లాలు లేక తాగునీటి సమస్య ఉందని...తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. పడకంటి గోపి, కుంభోజి రవి, కుంభోజి నారాయణ, కుర్మ ప్రేమ్, ఎలిపాక కాశీనాథం, బల్యాల ఆనందం, పటేల్ శరత్, పొడకంటి రాజు, బైరి సంతోష్, రాచర్ల జయదేవ్ తదితరులున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103